# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 09, అక్టోబర్ 2025 | 16 పేజీలు




ఆయన ఆడగాలకు అంతేలేదట..

పేరుకే ఎంఎల్ఏ.. పెత్తనం అంతా ఆయనదేనట..?

"ఇసుక వ్యాపారమే కాదు సెటిల్మెంట్లోనూ షాడో సుప్రీమ్ "

చిన్నసార్ ఊ అంటేనే పెద్దసారు దర్శనం

ఇసుక ర్యాంపుల్లో వాటా ఇవ్వాల్సిందేనట

షాడో పోకడలతో పెద్దాయనకు మాయని మచ్చ

సొంత పార్టీ నేతల్లో ఈయన వ్యవహారంపై అసంతృప్తి

షాడో ఆగడాలపై ఫిర్యాదుల వెల్లువ

"పార్టీకి నష్టం తెస్తున్న షాడో రాజకీయాలు "

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే పరిధిలో .. షాడో ఎంఎల్ఏ"..గా వ్యవహరిస్తున్న వ్యక్తి దందాలు చర్చనీయాంశంగా మారాయి. అధికార, అనధికార వ్యవహారాలపై ప్రభావం చూపుతూ, పలు సెటిల్‌మెంట్‌లను స్వయంగా చక్కబెడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### పేరుకే ఎంఎల్ ఏ... నిజమైన అధికారం షాడో చేతుల్లోనే!

పార్టీ ఎమ్మెల్యే కేవలం పేరు మాత్రమే, అసలు ఆధిపత్యం ఆయన "నమ్మిన బంటు" చేతుల్లోనే ఉందని స్థానిక నేతలు చెబుతున్నారు. చిన్నసార్ ఊ అంటేనే పెద్దసార్ దర్శనం తప్పదని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

### ఇసుక ర్యాంపుల్లో షాడో వాటా లేకుండా పని లేదు

భద్రాద్రి జిల్లా ఇసుక రీచ్‌లలో పర్సంటేజీ ఇవ్వని కాంట్రాక్టర్లపై షాడో బాస్ బెదిరింపులకు దిగుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి.

# నయా(బ్).. దందా




**భద్రాద్రి జిల్లాలో షాడో ఎంఎల్ఏ..?**

2 లో..

**తెరముందు ఎంఎల్ఏ... తెరచాటు షాడో!**

ప్రతి అధికార కార్యక్రమంలోనూ, ప్రాజెక్ట్ టెండర్‌లోనూ షాడో జోక్యం తప్పదని అధికారులు వాపోతున్నారు. ఎమ్మెల్యే పేరుతో నడుస్తున్న ఈ వ్యవహారం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# రౌడీయిజంపై సీపీ సునీల్ దత్.. మార్క్..!



**శాంతి పద్ధతులకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని వార్నింగ్**

**హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు**

2 లో..

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ఖమ్మంలో పెట్రేగిపోతున్న రౌడీయిజంపై ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తన మార్క్ చూపించారు. చట్ట వ్యతిరేక కార్యాల పాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తున్నారు. ఖమ్మం నగరంలో చోటు చేసుకున్న గ్యాంగ్ వారిపై సిపి సునీల్ సీరియస్ స్పందించారు. ప్రశాంతంగా ఉండే ఖమ్మం నగరాన్ని అసాంఘిక శక్తులు అల్లకల్లోలం సృష్టిస్తామంటే కుదరదని, చట్టానికి ఎవరు అతిథులు కాదని స్పష్టం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ బర్డే పార్టీల పేరుతో రౌడీ షీటర్ల గ్యాంగుల గ్యాదరింగులతో సెటిల్మెంట్లు అక్రమ దందాలకు పాల్పడుతున్న వారిపై సీపీ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఇల్లందుకు చెందిన రౌడీషీటర్ జెకె మహేష్ గత కొంతకాలంగా ఖమ్మం నగరాన్ని కేంద్రంగా చేసుకొని




2వ పేజీలో...

# నేడే నామినేషన్లు

**కొత్తగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల తొలి ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ కు సమయం ఆసన్నమైంది గురువారం నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది గురు శుక్ర శని మూడు రోజులపాటు ఆయా పార్టీల అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం జోరుగా సాగనుంది ఇందుకోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది జడ్పిటిసి ఎన్ని కలకు సంబంధించి నామినేషన్లను ఆర్డిఓ సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో స్వీకరించనున్నారు అదేవిధంగా ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ఎన్నికల ప్రక్రియకు తొలి అడుగు**

**11వ తేదీ వరకు స్వీకరణ..**

**జిల్లాలో మొదలైన ఎన్నికల సందడి**

### నామినేషన్ల స్వీకరణకు కావలసిన అన్ని ఏర్పాట్లు

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల విధులను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్నికల నోడల్ అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) అమలు, ఎన్నికల

## నయా(బ్).. దందా

**(మొదటి పేజీ తరువాయి..)**

పర్సెంటేజ్ కట్టకపోతే ర్యాంప్ అనుమతులు ఆపేస్తున్నాడట.

**సీతమ్మసాగర్ ముంపు అనుమతుల్లోనూ వేలి ముద్ర**

సీతమ్మసాగర్ ప్రాజెక్ట్ ముంపు పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక ఇసుక తవ్వకాల అనుమతులు !! కోట్ల రూపాయల లావాదేవీలకు దారి తీసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారాల్లో షాడో బాస్ కీలక పాత్ర పోషించాడని గుసగుసలు.

**షాడో ఆగడాలపై ఫిర్యాదుల వెల్లువ**

ఇసుక రీచ్ నిర్వాహకులు, స్థానిక వ్యాపారులు, పార్టీ కార్యకర్తలు !! అందరి వద్దా ఒక్క మాటే."షాడో దందా నియంత్రణ తప్పింది" అని ఫిర్యాదుల వెల్లువ ఎగసిపడుతోంది. దీనికి ఉదాహరణ ఇటీవల చర్ల మండలం కుదునూరు ఇసుక ర్యాంపులో చోటు చేసుకున్న పరిణామాలు సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపులో వాటాల వివాదం.ఒకరిపై ఒకరు భౌతిక దాడికి దిగుబడే వరకు వెళ్ళింది అంటే అర్థం చేసుకోవచ్చు. షాడో కి వ్యతిరేకంగా బుధవారం అధికార పార్టీకి చెందిన నాగరాజు అనే ఇసుక కాంట్రాక్టర్ పాత్రికేయుల సమావేశం పెట్టి షాడో ఎమ్మెల్యే ఆగడాలపై ధ్వజమెత్తిన సంఘటన చోటుచేసుకుంది ఇట్లా చెప్పుకుంటూ పోతే ఇటు భద్రాద్రి , అటు పినపాక నియోజకవర్గంలలో తన మార్కు స్పష్టంగా కనిపిస్తుంది చివరకు తన వాహనం కూడా ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకుని తిరుగుతున్నాడని సాక్షాత్తు అధికార పార్టీకి చెందిన ముఖ్య కార్యకర్తల ఆరోపిస్తున్నారు. షాడో వ్యవహార శైలి ఈ విధంగానే ఉంటే రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ నష్టం తప్పదని పార్టీ కార్యకర్తలు స్థానిక నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.పార్టీకి మచ్చ తెచ్చే వ్యవహారాలు ఆపాలని సీనియర్ నాయకులు హెచ్చరిస్తున్నారు.

## రౌడీయిజంపై సీపీ సునీల్ దత్ మార్క్!

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానిక రౌడీషీటర్లు, కొందరు అసాంఘిక శక్తుల ప్రోత్బలంతో సాగిస్తున్న దందాను సిపీ సునీల్ దత్ ఆదేశాలతో పోలీసులు ఉక్కుపాదంతో అణిచివేశారు. అమాయక యువకులు, విద్యార్థులను ఆకర్షించేలా సోషల్ మీడియాలో పోలీసులకు వ్యతిరేకంగా ఇన్స్టాగ్రామ్ లో రీల్స్ చేస్తూ రౌడీయిజాన్ని హీ రోయిజంగా ప్రదర్శిస్తున్న రౌడీషీటర్ జెకె మహేష్ ను పోలీసులు ఓ కేసులో అదుపులోకి తీసుకుని పోలీస్ మార్క్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అనేక కేసుల్లో ఉండి, పాత నేరస్తుడిగా ముద్రపడిన జెకె మహేష్ పై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గతంలోనూ మహారాష్ట్రలో గంజాయి కేసులో అరెస్టై అయిన ఇతడి పై నేరం రుజువు కావడంతో 10 సంవత్సరాల జైలు శిక్ష కూడా పడిందని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇలాంటి వ్యక్తిని ఖమ్మంలో కొందరు తమ స్వలాభం కోసం వాడుకుంటూ దందాలు చేయడంపై పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఇలాంటి వ్యక్తులకు అండదండలు అందించే వారిని కూడా ఇక ఉపేక్షించేది లేదని పోలీసుల స్పష్టం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే ఖమ్మం నగరాన్ని ఎవరైనా తన స్వలాభం కోసం రౌడీయిజాన్ని పెంచి పోషిస్తే ఇక సునీల్ దత్ మార్క్ కనిపిస్తుందని నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడే... నామినేషన్లు...

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రక్రియ నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో పాటు విధుల్లో పాల్గొనే సిబ్బందికి సూచనలు కుడా చేసారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో కేంద్రాల వద్ద ఎలాంటి గందరగోళం నెలకొనకుండా ఉండేందుకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు ప్రత్యేక బార్కెట్లను ఏర్పాటు చేసి నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ఆ నామినేషన్ను బలపరిచేందుకు మరో ఇద్దరిని నామినేషన్ కేంద్రంలోకి పంపించనున్నారు అయితే నామినేషన్ సేకరణ కేంద్రాలకు వంద మీటర్ల లోపు ఇతరులు ఎవరిని అనుమతించకుండా చర్యలు తీసుకుంటున్నారు.

**ఎన్నికల ప్రక్రియకు తొలి అడుగు...**

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు తొలి అడుగు అక్టోబర్ 9వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటల ప్రారంభం కానుంది. గురువారం నుండి అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 13న అప్పీల్ స్వీకరణ, అక్టోబర్ 14న అప్పీల్ విచారణ జరగనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉండగా, అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ సంబంధిత ఆర్డీవో / సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగనుంది. తుది అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత బ్యాలెట్ పేపర్ తయారీ, ముద్రణను తెలుగు వర్ణమాల క్రమంలో ఖచ్చితత్వంతో నిర్వహించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేసారు. పోలింగ్ సామాగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి భద్రంగా ఉంచేందుకు ఎంపీడీఓలు బాధ్యత తీసుకుంటున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి సంబంధించి ఎస్ హెచ్ ఓ/ సిఐల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని ఇప్పటికే కలెక్టర్ సూచించారు.

**జిల్లాలో మొదలైన ఎన్నికల సందడి**

స్థానిక సంస్థల ఎన్నికల తొలి ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో ఎన్నికల సందడి మొదలైంది. ఇప్పటికే ఆయా పార్టీలు తమ అభ్యర్థులను సీక్రెట్ గా ఖరారు చేసి నామినేషన్ వేసేందుకు కావలసిన పత్రాలను సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. నామినేషన్ కేంద్రాల వద్ద నామినేషన్ వేసే అభ్యర్థులతో పాటు కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళనున్నారు. ప్రత్యేక వాహనాలు నామినేషన్ స్వీకరణ కేంద్రాలకు చేరుకొని ఉండటంతో అన్ని మండల కేంద్రాల్లోని నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద మూడు రోజులపాటు కోలాహలంగా ఉండనుంది.

# పాత నేరస్తుడు జెకే. మహేష్ అరెస్టు, రిమాండ్‌కు తరలింపు : ఇన్స్పెక్టర్ భానుప్రకాష్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

చట్టవిరుద్ధమైన కార్యకలాపాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీషీటర్ జెకె.మహేష్‌తో పాటు మరో నిందుతుడు రబ్బానీను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఖానాపూరం హవేలి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ బుధవారం తెలిపారు. నిందుతుడు మహేష్ గంజాయి, సరఫరా, దాడులు, దౌర్జన్యలు, బెదిరింపులు, హత్యాయత్నం, భూకబ్జాలకు పాల్పడుతూ... వరుస నేరాలతో ప్రజలను భయ భ్రాంతులకు గరిచేస్తున్న నేపథ్యంలో నిందుతుడి నేర ప్రవృతిని శాశ్వతంగా చెక్ పెట్టడానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో ఇటీవల గాంధీ జయంతి రోజున నగరంలోని శ్రీనగర్ ప్రాంతంలో ఇద్దరు రౌడీ షీటర్లు దాడులకు తెగపడిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. గతంలో మధ్యప్రదేశ్ లోని మోరిని జిల్లాలో నమోదు అయిన గంజాయి కేసులో



నేరం రుజువు కావడంతో మహేష్ కు 10 సంవత్సరాల జైలుశిక్ష పడినట్లు తెలిపారు. మొత్తం 18 కేసుల్లో ఇల్లందు పోలీస్ స్టేషన్ లో (13 ) కేసులు, హైదరాబాద్ లోని కుకట్ పల్లి, ఉప్పల్, వనస్థలిపురం (03) కేసులు,ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో (01)కేసుతో పాటు మధ్యప్రదేశ్(01) వుందని



అన్నారు.పలు కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్నాడని పేర్కొన్నారు.. ప్రముఖులతో దిగిన ఫోటోలతో ఇన్స్టాగ్రామ్ లో రిల్స్ చేస్తూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తాడని తెలిపారు.నిందుతుల నుండి ఫోర్డ్ ఇండోవర్ కారు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.





## ట్రాన్స్‌మిషన్ అసెస్‌మెంట్ సర్వే ఎంతో ప్రాముఖ్యత మైనది

**(టాస్ -I)పై మెడికల్ ఆఫీసర్లకు శిక్షణ**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి**

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 8(ప్రభాతవార్త)

ట్రాన్స్ మిషన్ అసెస్మెంట్ సర్వే ఎంతో ప్రాముఖ్యత మైనదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి కళావతి భాయ్ ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.కళావతి భాయి అన్నారు. బుధవారం స్థానిక బుధవారం స్థానిక ఐ.డి.ఓ.సి. కాంప్లెక్స్ లోని ప్రగతి మీటింగ్ హాల్ లో జిల్లా మలేరియా కార్యాలయ అధికారి ఆధ్వర్యంలో, జాతీయ వెక్టర్ బోర్న్ డిసీస్ కంట్రోల్ సెంటర్ పరిధిలో భాగంగా, ట్రాన్స్ మిషన్ అసెస్మెంట్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి పాల్గొని శిక్షణ అవసరాన్ని తెలియజేశారు.లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలనలో "ట్రాన్స్ మిషన్ అసెస్మెంట్ సర్వే ఎంతో కీలకమైన దశ అని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా వ్యాధి వ్యాప్తి ఆగిపోయిందా లేదా అనేది అంచనా వేసి, సమాజంలో ఇన్ఫెక్షన్ ఏ దశలో వుందో నిర్ధారించుకోవచ్చని వివరించారు .జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధుల్ని నిర్వర్తిస్తున్న మెడికల్ ఆఫీసర్లు, పారామెడికల్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ ఇస్తున్నారు. జిల్లా వెక్టర్ బోర్న్ డిసీస్ కంట్రోల్ బృందాలు, మెడికల్ ఆఫీసర్లు మరియు ఫీల్డ్ సిబ్బంది నిరంతరం చేస్తున్న కృషిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి అభినందించారు. ఫైలేరియాసిస్ నిర్మూలన లక్ష్య సాధన కోసం సర్వే విధానం, ఫీల్డ్ అమలు, మరియు డేటా సేకరణలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.శిక్షణలో సర్వే విధానం, శాంప్లింగ్ పద్ధతి, ఫీల్డ్ డేటా సేకరణ, మరియు ఫలితాల విశ్లేషణ వంటి అంశాలపై విస్తృతమైన అవగాహనను జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ వివరించారు. రాష్ట్ర ఎన్.సి.వి.బి.డి.సి. కార్యాలయం నుండి నిపుణులు మరియు సాంకేతిక బృంద సభ్యులుశిక్షణ ఇచ్చారు. డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. చందునాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు ప్రోగ్రాం గురించి వివరించారు.ఈ శిక్షణలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నుండి ఒక మెడికల్ ఆఫీసర్, ఒక పారామెడికల్ సూపర్వైజర్, ఒక ఏ. ఎన్. ఎం,ల్యాబ్ టెక్నీషియన్లు,హెల్త్ అసిస్టెంట్ (మగ ) సిబ్బంది పాల్గొన్నారు.

## స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

కొణిజర్ల, ప్రభాతవార్త, అక్టోబర్ 08



పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో కొణి జర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్ పి సి యల్ పెట్రోల్ బంకును బుధ వారం పోలీస్ కమిషనర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడమే కాకుండా దీనిపై వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించే పోలీస్ పెట్రోల్ బంక్ కు మంచి గుర్తింపు వస్తుందని ఆకాంక్షించారు. వినియోగదారులు తప్పకుండా పోలీస్ పెట్రోల్ బంక్ ను సందర్శించి పోలీస్ సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భీమ్ యాప్ ద్వారా నగదు చెల్లింపులు జరిపితే డిస్కౌంట్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, నఫ్రాద్ .టి.ఎన్. (వరంగల్ గి.వి బిజిదిలి చీఫ్ రీజినల్ మేనేజర్) సమ్మయ్య. (సేల్స్ ఆఫీసర్) సంకేత్ (ఇంజనీరింగ్ ఆఫీసర్)బి. రాహుల్(ఇంజనీరింగ్ ఆఫీసర్) సిఐ సాగర్,, అర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, నాగుల్ మీరా, కొణిజర్ల ఎస్సై సూరజ్ పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి దుర్మార్గమైన చర్య

## జిల్లాకాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్

*తిరుమలాయపాలెం అక్టోబర్ 08 (ప్రభాత వార్త)*

భారత ప్రజాస్వామ్య ఆత్మ ప్రతిభంబించే న్యాయ క్షేత్రం మన సుప్రీంకోర్టు. అక్కడే తీర్పులు వ్యాఖ్యలు దేశనికి దిశా నిర్దేశం చేస్తాయి. అలాంటి ప్రదేశంలో ఏకంగా ప్రధాన న్యాయమూర్తి మీద దాడికి పూనుకోవడం అంటే, అది మన దేశ ప్రజాస్వామ్య హృదయాన్ని గాయపరచడమే అని జిల్లాకాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ అన్నారు. గురువారం ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాకేష్ కిషోర్ అనే న్యాయవాది చీఫ్ జస్టిస్ పై బీర్ గవాయి పై బూటు విసరడానికి ప్రయత్నించడం కేవలం ఒక వ్యక్తిగత ఆవేశమే కాదు. ఈ దేశ న్యాయ వ్యవస్థ స్వతంత్రతపై, రాజ్యాంగ విలువలపై చేసిన దాడి. సోమవారం జరిగిన ఈ అమానుష ని ఒక ప్రణాళిక బద్ధమైన రాజకీయ మానసికతకుడు ప్రతిబింబంగానే అర్థం చేసుకోవాలి అని వారు అన్నారు. దేశంలో స్వతంత్ర సంస్థలను క్రమంగా బలహీనపరిచే ఒక రాజకీయ ధోరణి గత కొన్నిళ్ళుగా ఒక పద్ధతి ప్రకారం సాగుతుందని, మన ప్రజాస్వామ్యపు ప్రతి స్తంభాన్ని బీటలు వాడితే ప్రయత్నాలు ఒక విధానంగా అమలు జరుగుతున్నాయని, సుప్రీంకోర్టు ఇటీవల ప్రభుత్వ నిర్ణయాలపై చేసిన కొన్ని వ్యాఖ్యలు, తీర్పులు, పాలకవర్గంలో అసహనాన్ని రేకెత్తిస్తున్నాయన్నారు. న్యాయవ్యవస్థ పై ప్రజల విశ్వాసం నిలవాలి అంటే ఇలాంటి దాడులు కఠినంగా ఎదుర్కోవాలని, న్యాయం లౌకికత ప్రజాస్వామ్యం మనం చేతుల్లోకి జారిపోకుండా కాపాడుకోకపోతే భవిష్యత్తులో కోర్టు తీర్పులు చెత్త ఆధారంగా కాక మత ఆధారంగా నిలబడే రోజులు దాపురిస్తాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



# ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలి

## ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కావద్దు

## సిసి కెమెరాల నిరంతర పర్యవేక్షణ కావాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం

*తల్లాడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త*

తల్లాడ, ఏన్కూరు, కల్లూరు మండలాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశేటి తనిఖీ చేశారు. బుధవారం ఎంపిటిసి, జట్పిటిసి ఎన్నికలకు సంబంధించి రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూంను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, జట్పి సీఈఓ దీక్షా రైనా, కల్లూరు ఆర్డిఓ జి. నరసింహారావుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలో సమస్యలు లేకుండా తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ సురేష్‌బాబు లను ఆదేశించారు. అలాగే బ్యాలెట్ బాక్సులు తీసుకొచ్చే ముందు ట్రాఫిక్ సమస్య లేకుండా చూసుకోవాలని ఎస్సై వెంకట కృష్ణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, పిఆర్ ఎస్ఈ డిఈ, మూడు మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లు, గిర్దావర్ ఖాజా మొహినుద్దీన్ పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణకు పాల్పడుతున్న పలువురు అరెస్ట్

## స్కానింగ్ పరికరాలు స్వాధీనం

## పిసిఅండ్‌పిఎన్‌డిటి చట్టం ఉల్లంఘ

*ఖమ్మం, వైద్య విభాగం,అక్టోబర్ 8( ప్రభాతవార్త)*

ఖమ్మం పట్టణం లోని వైఎస్ఆర్ కాలనీ బ్లాక్4లో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న పలువురు వ్యక్తులను పోలీసులు వైద్యశాఖ ఆకస్మిక దాడులు నిర్వహించి పట్టుకున్న సంఘటన బుధవారం నగరంలో చోటుచేసుకుంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆకస్మిక దాడిలో ఒక అనధికారిక పోర్టబుల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రం స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారం మేరకు, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి,ఖమ్మం జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ (పిసిఅండ్‌పిఎన్‌డిటి చట్టం) పర్యవేక్షణలో డా. చందు నాయక్, డెప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ (ఎంసిఎచ్ ప్రోగ్రాం ఆఫీసర్)ల బృందం నేతృత్వంలో, ఖమ్మం అర్బన్ పోలీస్ సిబ్బంది సహకారంతో దాడి నిర్వహించారు. ఈ ఆకస్మిక దాడిలో అక్కడ ఉన్న సల్లోజ వెంకటేష్ పాండురంగాపురం చెందిన, బానోత్ హుస్సేన్, వైఎస్ఆర్ కాలనీకి చెందిన వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో లింగ నిర్ధారణ పరికరాలు





హిటచి ఈ యూ బి 405 ప్లస్ ఒక అల్ట్రాసౌండ్ ప్రోబ్, రెండు స్కానింగ్ జెల్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు.ప్రాథమిక విచారణలో యంత్రాన్ని అక్రమ గర్భ లింగ నిర్ధారణ కోసం వినియోగించి ఉండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. ఇది ప్రీకన్సెప్షన్ అండ్ ప్రీనేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (ప్రోహిబిషన్ ఆఫ్ సెక్స్ సెలెక్షన్) చట్టం, 1994 ప్రకారం తీవ్రమైన నేరమని తెలిపారు.సంబంధిత వ్యక్తులపై పిసిఅండ్‌పిఎన్‌డిటి చట్టంతో పాటు ప్రస్తుత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం అర్బన్ పోలీసులకు సూచించారు.

# అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

*వైరా అక్టోబర్ 08 (ప్రభాత వార్త)*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డులో రేచర్ల వెంకటేశ్వర్లు తండ్రి(లేటు) లక్ష్మీ నారాయణ అనే వ్యక్తి అక్రమంగా నిలవ ఉంచిన 3 క్వింటాల బియ్యాన్ని రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. అదేవిధంగా వైరాలో కూరగాయల మార్కెట్ రోడ్ లో టీవీఎస్ మీద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. పేదలకు అందవలసిన రేషన్ బియ్యాన్ని గత కొంతకాలంగా వీరు రేషన్ షాపులు వద్ద నేరుగా కొనుగోలు చేస్తూ అక్రమ బియ్యం వ్యాపారానికి పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# ఎన్నికల విధుల్లో పిఓలు, ఏపిఓల పాత్రే కీలకం

*తల్లాడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త*



ఎన్నికల విధుల్లో పిఓలు, ఏపిఓల పాత్రే కీలకమని ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు అన్నారు. స్థానిక రైతు వేదికలో పిఓలు, ఏపిఓలతో శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పీఓలు, ఏపిఓల పాత్రే కీలకం అని, ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిర్దేశించిన సమయాల్లో సిబ్బంది నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.




# పిడుగుపడి గుడిసె దగ్ధం..

## ఇంటి సామగ్రి కాలి బూడి

*ములకలపల్లి అక్టోబర్ 8, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ముకమామిడి గ్రామంలో నివాసం ఉంటున్న ములకేశ్వరరావు కుటుంబంపై ప్రకృతి విపత్తు తీవ్ర ప్రభావం చూపింది. బుధవారం సాయంత్రం మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ



వర్షం కురిసింది.ఈ అకాల వర్షంలో, ముకమామిడి గ్రామంలోని ములకేశ్వరరావు నివాసం ఉంటున్న గుడిసెపై పిడుగు పడటంతో అది క్షణాల్లోనే దగ్ధమైంది. ఈ ప్రమాదంలో గుడిసెలోని ఇంటి సామగ్రి పూర్తిగా కాలిపోయి బూడిదైంది. ములకేశ్వరరావు పని నిమిత్తం బయటకు వెళ్లి ఉండటం, ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, జీవనాధారం కోల్పోయిన ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది.దీనిపై ములకేశ్వరరావు కుటుంబం స్పందిస్తూ, తమకు జరిగిన నష్టాన్ని పరిగణించి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వేడుకుంటోంది.

# ఇసుక లారీ పట్టివేత

*అశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్8*



మణుగూరు మండలం రామానుజవరం ఇసుక ర్యాంపు నుండి నకిలీ డీడీ లతో హైదరాబాద్ కు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని అశ్వాపురం పోలీస్ స్టేషన్ ముందు సిఐ జి అశోక్ రెడ్డి స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

*ఇల్లందు రూరల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త :*

కుటుంబ కలహాల నేపథ్యంలో జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కొమరారం ఎస్సై నాగుల్ మీరా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలో ని కోమారారం గ్రామానికి చెందిన చుంచు కృష్ణ (45) వృత్తిరీత్యా మామ కన్ను గ్రామంలో ఉపాధ్యాయ పీటీగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా కుటుంబ కలహాల నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. మృతుడికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వెటర్నరీ క్యాంప్ విజయవంతం





దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచే లక్ష్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం (26439) ఆధ్వర్యంలో ప్రైమరీ వెటర్నరీ సెంటర్, రేగుబల్లి, దుమ్ముగూడెం బుధవారం వెటర్నరీ క్యాంప్ నిర్వహించారు. క్యాంప్‌లో ఆవులు, బర్రెలు, గేదెల కోసం ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడి, టీకాలు మరియు అవసరమైన మందుల పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి సహకారం అందించిన డా. ఎన్. లికిత, డా. కె. సుధారాణి (చర్ల వైద్యురాలు) కు రోటరీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి ప్రెసిడెంట్ వి. వరలక్ష్మి, సెక్రటరీ సిఏ పి. బాల శ్రీ కృష్ణ మహేంద్ర, కోశాధికారి పి. హరి ప్రసన్న కుమార్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ షేక్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ మల్లికార్జున రావు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు యశోద రాంబాబు, ప్రభాకర్ గుప్తా, జక్కరయ్య, మధుసూదనరావు, తదితర సభ్యులు చలపతి రావు, రాజశేఖర్, సంబశివరావు, విక్టోరియా, ఎల్.ఎన్. శేషుకుమార్ చురుకుగా పాల్గొన్నారు.

# ఏజెన్సీలో జడ్పిటిసి స్థానం నాన్ రిజర్వ్ కావడం రాజ్యాంగ విరుద్ధం

## - ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ



దుమ్ముగూడెం ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామంలో ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. సమావేశానికి తెలంగాణ జాబ్ కమిటీ సభ్యులు వర్సా ముద్ద రాజు అధ్యక్ష వహించగా ... అనంతరం ఐక్య కార్య చరణ అధ్యక్షులు ఏ ఎస్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐక్య కార్యాచరణ గౌర అధ్యక్షులు కొమరం దామోదరావు, ఐక్య కార్యాచరణ సభ్యులు కెల్లం హరికృష్ణ, ఐక్య కార్యాచరణ సభ్యులు తునికి కామేశ్వరరావు, పటేల్ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు రేసు ఆదినారాయణలు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతలకు అవకాశం కల్పిస్తూ జనరల్ చేయడం అనేది రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. అన్ని పార్టీలు ఆదివాసి నాయకులకు జడ్పీ టికెట్ కేటాయించకుండా 1/70 చట్టానికి విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతలను వెనకేసుకొరావడం ఐక్య కార్యాచరణ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పార్టీలన్నీ కూడా ఆదివాసులపై వారి యొక్క వైఖరిని తెలియజేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో1/70 పిసా చట్టానికి విరుద్ధంగా జడ్పీ స్థానాలు ఎంపీటీసీ స్థానాలు హన్ రిజర్వ్ కావడానికి వ్యతిరేకిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి సన్నద్ధమవుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ యూనివర్సిటీ నాయకులు పెనుబల్లి చంటి, అడ్వకేట్ బృందం కొర్స నరేష్, అడ్వకేట్ కారం రమేష్, ఆదివాసి సీనియర్ నాయకులు మట్ట సోమయ్య, తెల్లం రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ సోడి తిరుపతిదొర, సోడి సుబ్బారావు, సిపిఎం పార్టీ మండల ప్రెసిడెంట్ కారం పుల్లయ్య, కుర్సం రవి, సోంది మల్లూరు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపాలెం, ఈర్లపూడి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



రఘునాధపాలెం అక్టోబర్ 8 ప్రభాతవార్త:
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ సమక్షంలోరఘునాథపాలెం ఈర్లపూడి గ్రామాలకు చెందిన బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో రఘునాథపాలెం మండలానికి మహర్దశ పట్టనుందని మంత్రి పేర్కొన్నారు .సీఎం రేవంత్ ప్రజా పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండేలా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పాలన మెచ్చే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరుతున్నారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణం,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు స్వామి నారాయణ గురుకుల పాఠశాల ఏర్పాటు తో రఘు నాథపాలెం మండలం విద్యా రంగం అభివృద్ధి లో ముందడుగు ఉందన్నారు. అలాగే సాగు నీటి వసతి తోఉద్యాన పంటల సాగు ఆయిల్ ఫామ్ సాగు తో రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ, సాదు రమేశ్ రెడ్డి, గుత్తా వెంకటేశ్వర రావు, కమర్తపు మురళి,పాలెపు వెంకట రమణ,దిరిశాల వెంకటేశ్వర్లు,యరగర్ల హన్మంతరావు, తాత రఘురామ్, దీప్లా నాయక్ ,దుడిపుడి రామారావు,దేవ్ సింగ్ ,రెంటాల ప్రసాద్,బోయన వెంకట నర్సయ్య ,అల్లిక సీతయ్య రామకృష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

## - మేయర్ పునుకుల నీరజ



ఖమ్మం గాంధీచౌక్ (ప్రభాతవార్త) అక్టోబర్ 8 :
పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్దేశించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ ఈరోజు పంపిణీ చేశారు ఖమ్మం లోని పలు డివిజన్లో లబ్ధిదారులు ఇండ్లకు మేయర్ పునుకుల నీరజ స్వయంగా వెళ్లి చెక్కులను అందించారు 48 47, 35, 34, 33, 30, 31, 32, 36, 17 డివిజన్లో ఈ కార్యక్రమం జరిగింది. పేదంటి ఆడబిడ్డల పెళ్లిళ్ల భారం కావద్దని సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలకు అత్యంత ప్రాధాన్య ఇస్తుందనీ మేయర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, మాజీ కార్పొరేటర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్, సింగం అంజయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, కన్నన్ ప్రసన్న కృష్ణ, అల్లే సాయికిరణ్, గూడెపు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు




# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# సమాచార హక్కు చట్టం యొక్క ఉపయోగాలపై అవగాహన

దుమ్ముగూడెం ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, అక్టోబర్ 5 నుండి అక్టోబర్ 12వ తేదీ వరకు జరిగే ఆర్‌టీఐ వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం యొక్క ఉపయోగాలపై దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడ్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ రామ్‌లు మండలంలోని పలువురు అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిధావర్లు, కల్లూరి వెంకటేశ్వరరావు, నరసింహారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ...రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం హెడ్ క్వార్టర్స్ యూనిట్ కార్యవర్గాన్ని బుధవారం కొత్తగూడెం రామ టాకీస్ రోడ్డు లోని అసోసియేషన్ కార్యాలయంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్నారు. కొత్తగూడెం హెడ్ కోటర్స్ యూనిట్ అధ్యక్షులుగా ఎల్. రాములు, కార్యదర్శిగా ఐ. మనోహర్ భాస్కర్, ఫైనాన్స్ సెక్రటరీగా ఎస్కె .గులామహమ్మద్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా పి.వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ లు గా సిహెచ్ ఎల్ ఎన్.శాస్త్రి వి. జైన్ , జాయింట్ సెక్రటరీగా సిహెచ్. రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం. స్వర్ణకుమారి, పబ్లిసిటీ సెక్రటరీగా ఏ .నరసింహారావు, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్లుగా ఎస్ కే . ఇమామ్, ఆర్. లక్ష్మీ ్మనారాయణ, బి. వెంకటేశ్వరరావు లను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా డి. స్వామిదాస్ (ఇల్లందు ), అబ్జర్వర్ గా ఎండి. నిజాముద్దీన్ (కొత్తగూడెం )వ్యవహరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ జే ఆర్. వెస్లీ, ఆర్ .వెంకటేశ్వరరావులు గౌరవ అతిథులుగా పాల్గొని పర్యవేక్షణ చేసి, నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలు

**- కాంట్రాక్టర్లు అండ్ కాంట్రాక్టర్ల ఉద్యోగుల సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు**

**- ప్రారంభించిన జీఎం పర్సనల్ కవిత నాయుడు**



**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలుచేయడం కోసం బుధ, గురువారాల్లో రెండు రోజులు నిర్వహించే కాంట్రాక్టర్లకు, కాంట్రాక్టర్ల ఉద్యోగుల సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం లో భాగముగా జిఎం(పర్స నల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు ప్రారంభించారు. సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్ , కొత్తగూడెం ఏరియాల పరిధిలోని కాంట్రాక్టర్లకు, కాంట్రాక్టర్ల ఉద్యోగులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ... కాంట్రాక్టు కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించే ఉద్దేశ్యం తో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ బలరామ్ చొరవతో సింగరేణి సంస్థ వ్యాప్తముగా గల కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కలిపించబోతున్నామని, ఇందులో భాగముగా ముందుగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్ , కొత్తగూడెం ఏరియాల నాన్‌మైనింగ్ కాంట్రాక్టు కార్మికులకు పైలట్ ప్రాజెక్టు కింద ఈఎస్ఐ సదుపాయం కల్పించటానికి కాంట్రాక్టర్లకు, కాంట్రాక్టర్ల ఉద్యోగులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకంలో సభ్యత్వం పొందుటకు కాంట్రాక్ట్ ఉద్యోగుల నెల జీతం 21,000 లోపు ఉండాలని, అదే విధముగా మొదటి దశ సభ్యత్వ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో 10 లేదా అంతకంటే ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్ల కు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని, రెండవ దశలో 10 మంది కంటే తక్కువ కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్ల కు కూడా అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకం ద్వారా కాంట్రాక్టు కార్మికులకు వైద్య సదుపాయంతో పాటు భీమా సౌకర్యం కూడా ఉంటుంది అని , ఈ సదుపాయాన్ని కాంట్రాక్టర్ల ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంకా నాన్‌మైనింగ్ లో పనిచేస్తున్నపై ఉదహరించిన అర్హతలు కలిగిన కాంట్రాక్టర్లకు మరియు కాంట్రాక్టర్ల ఉద్యోగులువారి సంబందిత నోడల్ అధికారులతో సంప్రదించి ఈ రిజిస్ట్రేషన్ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఏజిఎం(పర్స నల్) కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్స నల్) వై.వి.ఎల్.వరప్రసాద్, జివి మోహన్ రావు, ఖమ్మం ఈఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి.సాయి కుమార్, డివై.పిఎం నరేన్ చక్రవర్తి, అధికారులు, కాంట్రాక్టర్లు , కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలపై దాడి హేయమైన చర్య

**- అడ్వకేట్ రాకేష్ కిషోర్‌ని కఠినంగా శిక్షించాలి**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షి ంచాలని ఐవైసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ వద్ద సుప్రీం ధర్మాసనంపై విధుల్లో ఉన్న చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగ స్ఫూర్తిపై జరిగిన దాడిగా భావిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డిఅధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చీకటి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయ కోవిదుడిగా చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి స్ఫూర్తిదాయకుడిగా నిలిచాడని అలాంటి వ్యక్తి మీద దాడికి దిగడం ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని మండిపడ్డారు. ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడి అన్నారు. విధుల్లో ఉండగానే పేపర్ రోల్ విసిరే బూటుతో దాడి చేసే ప్రయత్నం చేసిన లాయర్ రాకేష్ కిషోర్ ను చట్టప్రకారం కఠినంగా



శిక్షి ంచి, మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని నింపుకొని విధుల్లో ఉండగానే సుప్రీంలో దాడికి దిగడం హేయమైనదని అన్నారు. దాడి చేసిన మనోనిబ్బరాన్ని కోల్పోకుండా ఇలాంటి ఘటనలు నా దృష్టిని మళ్లించలేవు, నా పనితీరును ప్రభావితం చేయలేవని స్పష్టంగా ప్రకటించి తనపై కేసు పెట్టనని చెప్పి కోర్టులో వివిధ కేసులపై విచారణ కొనసాగించిన గొప్ప హృధారభావం ఉన్న వ్యక్తి జస్టిస్ గవాయి అని గుర్తుచేశారు. స్వతంత్రమైన న్యాయవ్యవస్థలో ఇలాంటి ఘటనలు జరగకుండా కుల, మత, రాజకీయ ఇతరత్రా ఆధిపత్య ప్రభావాలు లేకుండా కాపాడాలని ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఇల్లందు ప్రెసిడెంట్ ఈసం లక్ష్మణ్, భద్రాచలం ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, అశ్వారావుపేట ప్రెసిడెంట్ గుంపుల రవితేజ, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ లు, మతిన్, రామ్మూర్తి, పవన్ ప్రణయ్ వెంకటేష్, సోషల్ మీడియా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అరుణ్, మోనిష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కల్లూరి సంపత్, అశోక్, ప్రేమ్, సదా, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా మద్యం షాపులకు లైసెనులు జారీ

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

2025-27 రెండు సంవత్సరాల కాలపరిమితికి లాటరీ ద్వారా మద్యం షాపుల లైసెన్సుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినదని సీ ఐ జయశ్రీ తెలిపారు. కొత్తగూడెం స్టేషన్ పరిధిలో మొత్తం (19) మద్యం షాపుల ఏర్పాటు కు ఆసక్తి ఉన్న వ్యక్తులు తమ దరఖాస్తు ఫారం తో పాటు తిరిగి చెల్లించబడని ధరఖాస్తు ఫీజు 3 లక్షల రూపాయల చలనా లేదా డిడి, 3 కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, స్వీయ ధృవీకరణ గల ఆధార్ కార్డ్ లేదా పాన్ కార్డ్ లను విధిగా జతపరచవలెను. ఈ మద్యం షాపులకు అక్టోబర్ 18 వ తేది సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరించబడును. ఈ ధరఖాస్తులు జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయం, బాబు క్యాంప్, కొత్తగూడెం నందు స్వీకరించబడుతాయి. నూతన మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ అక్టోబర్ 23 న ఉదయం 11 గంటల నుండి కొత్తగూడెం క్లబ్, కొత్తగూడెం లో జిల్లా కలెక్టర్ సమక్షంలో దరఖాస్తుల డ్రా తీయబడుతుందని వెల్లడించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## జస్టిస్ బి.ఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ప్లకార్డులతో నిరసన



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ (బి.ఆర్) గవాయ్ పై జరిగిన దాడికి ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి తోలుత పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి అనంతరం ప్ల కార్డులతో సిపిఐ అనుబంధ సంఘం దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకత్వం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు బరిగెల భూపేష్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు,డిహెచ్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ రాకేష్ కిషోర్ వేసిన పిల్ పై ప్రసంగిస్తూ మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో నీ ఆలయాల విషయం భారత పురావస్తు శాఖ(ఆర్కియాలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా) పరిధిలో ఉంటుందని మీరు సుప్రీంకోర్టు గుమ్మం తట్టే బదులు అక్కడికి వెళ్తే బాగుంటుందని సూచించారు, అందుకు ఆగ్రహించిన మతోన్మాది న్యాయవాది రాకేష్ కిషోర్ సనాతన ధర్మం జోలికి వస్తే ఈ దేశం సహించబోదని నినాదాలు చేస్తూ తన బూటు తో సీజేఐ పై దాడి చేయడానికి ప్రయత్నించగా మార్షల్స్ అడ్డుకోవడం జరిగిందన్నారు. భారతదేశ న్యాయ చరిత్రలో చీకటి అధ్యాయనమని పేర్కొన్నారు. దళిత జాతికి చెందిన జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన సీనియర్ న్యాయవాది, మతోన్మాది రాకేష్ కిషోర్ పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తక్షణమే బహిష్కరించి నాన్బెయిలబుల్ కేసు పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరిషా రత్నకుమారి, రాష్ట్ర సమితి సభ్యురాలు మామిడి ధనలక్ష్మి ్మ, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు రవి కిరణ్, కొచ్చర్ల రాకేష్ కాంత్, టి. నర్సింగరావు ,జంగం ప్రసాదరావు, మంద నిర్మల, పి.భాగ్య, మద్దెల విజయలక్ష్మి ్మ, మెరుగు అనసూయ, దార్ల లక్ష్మి ్మ, అన్నెం లక్ష్మీ ్మనారాయణ,పి.రోజా, ఉస్మాన్ ఖాన్, పి.నర్సిరెడ్డి, బి. సత్తెమ్మ,కే. భారతి, ఎండి ఆశబి, ఎండి యాకుబ్ పాషా, ఎస్.కె అహ్మద్ పాషా బట్టు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

**- కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్ సీపీ జయశ్రీ**

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 20252027 రెండు సంవత్సరాలు కాలపరిమితికి మద్యం దుకాణాల లేటాయింపునకు నోటిఫి కేషన్ జారి చేసింది. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్ సీపీ లావుడ్య జయశ్రీ తెలిపారు. కొత్తగూడెం సర్కిల్ పరిధిలో కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలో 13, జూలురుపాడులో 02, చంద్రుగొండ 02 అన్నపురెడ్డిపల్లిలో 02 మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు. ఆసక్తి గలవారు దరఖాస్తు రుసుము రూ. 3 లక్షలు చెల్లించి ఈ నెల 18 లోగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం బాబు క్యాంప్ కొత్తగూడెంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

# హెచ్142లో పలువురు కార్మికులు చేరిక

**పాల్వంచ టౌన్, అక్టోబర్8 ప్రభాతవార్త:**

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) కేటిపిఎస్ ఏ కాలనీలోని సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ రామారావు పాల్గొని.. సంఘంని బలోపేతం చేయటంలో కృషి చేస్తున్న ప్రాంతీయ నాయకులను అభినందించారు. చేరికలలో భాగంగా కేటీపీయస్ 5, 6,7వ దశలలోని ఉద్యోగులు వి రాజు జె పి ఏ, జి మోనిక జె పి ఏ, పి స్రవంతి జే పి ఏ, ఎం సుభద్ర జెపిఎ, జి లాల్ జి ఆర్టిజన్ లకు యూనియన్ కండువాలు కప్పి సభ్యత్వ రసీదులను అందించారు. నూతనంగా సంఘములోకి చేరిన కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు




ఎస్ శ్రీనివాస చారి, వెంపటి వెంకటేశ్వర్లు, తోలెం కోటేశ్వరరావు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో శ్రీమంతం

**లక్ష్మీ ్మదేవిపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

లక్ష్మీ ్మదేవిపల్లి మండలం సీతారాంపురం పంచాయతీ సీతారాం పురం అంగన్వాడీ కేంద్రంలో అయిదుగురు గర్భిణీలకు బుధవారం పోషణ పక్షంలో శ్రీమంతం నిర్వహించారు. పాల్వంచ ప్రాజెక్టు సి డి పి ఓ లక్షి ్మ ప్రసన్న, హేమచంద్ర పురం సెక్టార్ సూపర్వైజర్ కమల, సూపర్వైజర్ సుదతి, రమాదేవి, హేమచంద్రపురం సెక్టార్ లో ఉన్న అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. సీతారాంపురం అంగన్ వాడి టీచర్ . బి. నాగేశ్వరి ఆధ్వర్యంలో ఈ కారక్రమం ఘనంగా నిర్వహించారు. స్వయం



సహాయక సంఘం విఓఏ చుక్కమ్మ, పిల్లలు తల్లులు గ్రామ పెద్దలు

# ఆగని పోడు రగడ

**- ట్రెంచ్ పనులు ఆపాలని గిరిజనుల ఆందోళన**

**- మాదంటే మాదంటూ పోడు రైతులు, అటవీశాఖ అధికారులు గుంజులాట**

**- పోడు పంచాయతీ ప్రభుత్వమే పరిష్కరించాలంటున్నా వామపక్షాలు**

**పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 8:**

పోడు భూముల పంచాయతీ మళ్ళీ మొదటికొచ్చింది. మండలంలో బోటుగూడెం గ్రామపంచాయతీ బందగిరి నగరంలో పోడు భూముల వ్యవహారం అటవీ శాఖ అధికారులకు పోడుదారులకు మధ్య వివాదంగా మారింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం కంటే ముందు నుంచే భూములను తాము సాగు చేసుకుంటున్నామని, అదే భూముల్లో ప్రస్తుతం పంటలు వేశామని, అటవీ అధికారులు మాత్రం మాదే అంటూ ట్రెంచ్ పేరుతో పంటలు ధ్వంసం చేసి భూములు లాక్కుంటున్నారని పోడు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అటవీ అధికారుల ఆదేశాల మేరకు అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా తమ పరిధిలో సరిహద్దులను ఏర్పాటు చేస్తున్నామని అటవీశాఖ అధికారులు తెలియజేస్తున్నారు. మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో గిరిజన రైతులు పోడు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అటవీ శాఖ అధికారులు తమ పరిధిలోని భూములు సాగు చేయొద్దని పోడుదారులను అడ్డుకోవడంతో పోడు భూముల పంచాయతీలు పునరావృతం అవుతున్నాయి. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మంత్రులు సైతం పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దని అటవీ అధికారులకు సూచించారు. అయినప్పటికీ అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని పోడుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా పోడు భూముల్లో నిర్వహిస్తున్న ట్రెంచ్ పనులను స్థానిక గిరిజన రైతులు అడ్డుకుంటూన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాయం చెప్పిన ఆయన ఆదేశాలు పట్టించుకోకుండా పనులు చేస్తున్నారంటూ జేసీబీ ని గిరిజన పోడు రైతులు అడ్డుకున్నారు. ఎంతోకాలంగా సాగు చేసుకుంటున్న తమ భూమిని వదిలే ప్రసక్తి లేదని గిరిజన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- పోడు రైతులకు అండగా ఉంటాం**

**- పోడు పంచాయతీ ప్రభుత్వమే పరిష్కరించాలి**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న**

పోడు రైతులకు అండగా ఉంటామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న అన్నారు. బుధవారం ట్రెంచ్ కొడుతున్న బందగిరి నగరం చేరుకొని అక్కడ గిరిజన సమస్యలు తెలుసుకున్నారు. అసెంబ్లీలో రైతులకు అండగా ఉంటామని, పోడు చేసుకున్న వారికి పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటిస్తే అధికారులు మాత్రం రైతుల మీద పీడీ చట్టాలతో కేసులు పెడుతున్నారని అయన అన్నారు. కొత్త భూమి నరికితే అది గిరిజనులదైనా



తప్పే అన్నారు. కానీ పాత భూములు ట్రంచ్ కొట్టడం ఏమిటని అయన ప్రశ్నించారు. స్థానిక అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేశామని అయినా ఇలా గిరిజన భూముల్లో పనులు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పోడు భూముల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



**స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడాం సమస్యను పరిష్కరిస్తాం**

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు సాంబ**

పోడు రైతుల సమస్య తెలియగానే బందగిరి నగరానికి చేరుకున్నాం అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు సాంబ తెలియజేశారు. సమస్యను శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో మాట్లాడామని ఆయన తెలియజేశారు. గిరిజన సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా ఉందని తెలిపారు. తక్షణమే ట్రంచ్ పనులు నిలిపివేయాలని ఎమ్మెల్యే అటవీ శాఖ అధికారులకు తెలిపినట్లుగా బండారు సాంబ తెలిపారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించిన తర్వాత అటవీ శాఖ భూములు ఉంటే వారికి అందిస్తామని తెలిపారు. పోడు భూముల సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తోందో వేచి చూడాల్సి ఉంది.






# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి

**- పాల్వంచ మండలంలో కొత్వాల పర్యటన**

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



త్వరలో స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు తమ సత్తా చాటి పార్టీ అభ్యర్థుల విజయానికి కంకణ బద్ధులు కావాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని బంద్రుగొండ గ్రామాలలో కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాలలో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే స్థానికంగా కూడా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు కార్యకర్తలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, పెద్దమ్మతల్లి దేవాలయం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ధర్మసోత్ ఉపేందర్ నాయక్, జమ్ముల రాజశేఖర్, మాజీ ఎంపీపీ కాక శ్రీనివాసరావు, దంతెల బోర మాజీ సర్పంచ్ బెల్లం అలివేలు, నాయకులు బోధ శ్రీలత రెడ్డి, గోసుల సతీష్, కొర్రయ్య, తెల్లం మల్లేష్, పోలెబోయిన వెంకటేశ్వర్లు, కంటే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాట్‌పుట్, డిస్కస్ త్రో రాష్ట్రస్థాయికి ములకలపల్లి విద్యార్థి దాసు ఎన్నిక

**ములకలపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**




కొత్తగూడెం ప్రకాశం స్టేడియం ప్రాంగణంలో జరుగుతున్న 69వ ఊబినీ పాఠశాలల క్రీడా అంశాలలో ఎన్ జగన్నాధపురం పాఠశాలకు చెందిన విద్యార్థి కత్రి దాసు అద్భుత ప్రదర్శనతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. పదవ తరగతి (ఇంగ్లీష్ మీడియం) చదువుతున్న కత్రి దాసు, అండర్ 17 విభాగంలో పాల్గొని షాట్ ఫుట్, డిస్కస్ త్రో క్రీడాంశాలలోనూ మంచి ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయికి అర్హత సాధించాడు. తన ప్రతిభతో డబుల్ ధమాకా విజయాన్ని సాధించిన దాసు, పాఠశాల కీర్తిని పెంచారు. ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ప్రధానోపాధ్యాయురాలు వెంకటనర్సమ్మ మాట్లాడుతూ.. విద్యార్థి దాసు రాష్ట్రస్థాయిలోనూ పతకాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు దాసును అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారుడికి పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతు కాంగ్రెస్‌కే

**- దెందుకూరులో పార్టీ భవన ప్రారంభ కార్యక్రమంలో పువ్వాళ్ళ**



**మధిర అక్టోబర్ 8 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి విజయాన్ని అందించనున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలం అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిన టిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధిని ప్రదర్శిస్తూ గత ప్రభుత్వం చేసిన అప్పులను ఆర్థిక లోటును సవరించుకుంటూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే అన్నారు.జిల్లాస్థాయి అధికారిక పదవులను అనుభవించిన టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నియోజకవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. రెండేళ్ల ప్రభుత్వ కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 6000 కోట్ల రూపాయలను విడుదల చేసి అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందించేలా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజలు మిమ్మల్ని ఓడించి ఇంట్లో కూర్చోబెట్టిన సిగ్గు రాలేదని టిఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి బ్లాక్ అధ్యక్షుడు వావా వేణు మధిర మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల వెంకటరమణ గుప్త సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ మాజీ జెడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం, కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు,నిడమనూరు వంశీకృష్ణ, ఆవుల కిరణ్ సంపసాల రామకృష్ణ ఐటం ప్రసాద్ కర్లపూడి వాసు పగిడిపల్లి డేవిడ్, కలివేద సుధాకర్, తన్నీరు రామకృష్ణ.. మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు




## సిపిఎం సీనియర్ నాయకుడు మృతి

**- పలువురు నివాళులు**

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వరరావు తండ్రి గుడిపూడి నాగేశ్వరరావు మంగళవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో తుది శ్వాస విడిచారు గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావు మంగళవారం పదిన్నర గంటల సమయంలో తీవ్ర అస్వస్థతకు గురై శ్వాస తీసుకోలేకపోవడంతో మృతి చెందడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు నాగేశ్వరరావు మృతదేహానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు దొండపాటి నాగేశ్వరరావు ఎర్రజెండా కప్పి ప్రగడ సంతాపం వ్యక్తం చేశారు నివాళులర్పించిన వారిలో సిపిఎం రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మధుర డివిజన్ మహిళ కార్యదర్శి జొన్నలగడ్డ సునీత రఘునాథపాలెం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు ఆ పార్టీ మండల కార్యదర్శి కీలారు సురేష్ సీనియర్ నాయకులు ఉమ్మినేని కోటయ్య మహిళా ఐద్వా నాయకురాలు మాదినేని లక్ష్మి మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము శ్రీనివాసరావు కెవిపిఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి రమేష్, మాజీ సర్పంచులు కొండ నాగేశ్వరరావు, ఎడ్లపల్లి రామారావు, కొమ్మినేని బాబు తొండపు వేణు కాంగ్రెస్ నాయకులు జవ్వాజి సురేష్ , నల్లమోతు సత్యనారాయణ ,తాత మురళి ఆయా గ్రామాల పెద్ద ఎత్తున వివిధ పార్టీల శ్రేణులు కార్యకర్తలు తదితరులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

## పెద్దమండవలో ఇసుక రవాణాపై అక్రమ వసూళ్లు..!

**- పైసలు చెల్లించకుంటే ట్రాక్టర్లుకు అడ్డుబడే పరిస్థితి**

**- దేవుని పేరుతో వసూళ్లు చేస్తూ ప్రజలను వేధిస్తున్న అక్రమార్కులు**

**- ఇందిరమ్మ లబ్ధిదారుల వేదనకు ముగింపు ఎప్పటికి..?**



**ముదిగొండ ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో ఇసుక రవాణాకు సంబంధించి మళ్లీ అక్రమ వసూళ్ల సమస్య బలంగా వెలుగులోకి వచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు గ్రామం నుంచి బయటకు వెళ్లాలంటే రూ.200 వరకు వసూలు చేస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. పైసలు చెల్లించకపోతే ట్రాక్టర్లను అడ్డుకోవడం, దేవుని పేరుతో వసూళ్లు చేయడం వంటి చర్యలు గ్రామంలో మళ్లీ ప్రారంభమయ్యాయి. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న నివాస ప్రణాళికకు అడ్డుపడే ఈ చర్యలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వెల్లివిరుస్తోంది.ఇప్పటికే వర్షాల కారణంగా ఇసుక కొరత తలెత్తిన సమయంలో, ఈ అక్రమ వసూళ్లు మరింత ఇబ్బందులకు దారి తీస్తున్నాయి. గతంలో అధికారులచే పలు మార్లు హెచ్చరించినప్పటికీ, వసూలుదారులు ఎటువంటి మార్పు చూపకపోవడం గమనార్హం.ఇక ఈ వసూళ్ల వెనుక రాజకీయ హస్తం ఉన్నదన్న ఆరోపణలు ఊపందుకున్నాయి. "దుమ్ము, దూళి" పేరుతో వసూలు చేస్తున్న ఈ వ్యవహారం ఎవరి లబ్దికోసం జరుగుతోంది? అనే ప్రశ్నలతో గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.లబ్దిదారులు ఇప్పటికే అధికారులను పలుమార్లు సంప్రదించినా ప్రయోజనం లేదని వాపోతున్నారు, "ఇసుక లేదంటే ఇల్లు నిర్మించలేరు. ఇసుక కోసం వసూళ్లు చేస్తే మాకు న్యాయం ఎక్కడ?" అంటూ లబ్ధిదారులు వేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా మేల్కొని, అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షి ంచారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పక్కాగా జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ వ పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షి త వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు.నర్సంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ ఉమారాణి ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ

**- పారదర్శకత, సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించండి**

**ముదిగొండ ప్రభాతవార్త:**



ముదిగొండ రైతు వేదికలో ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల ప్రత్యేకాధికారి మహేష్ ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, మహేష్ మాట్లాడుతూ ఎన్నికలు జరిపేటప్పుడు నియమ నిబంధనలను కఠినంగా పాటించాల్సిన అవసరం పై స్పష్టం చేశారు.ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ, ఓటర్లకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తాసిల్దార్ సునీత ఎలిజిబెత్, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీఓ కిషోర్, సూపరిడెంట్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు శ్రేయస్కరం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 8:**

బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టడం శ్రేయస్కరమని సిడిపిఓ ప్రేమలతఅన్నారు. పోషణ మాసంలో భాగంగా మండల కేంద్రంలోని సిహెచ్ సి నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంచినీరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పై గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లలకు అవగాహన కల్పించారు. కలుషిత నీరు అపరిశుభ్రత వలన వచ్చే వ్యాధులను నివారించడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆశా, అంగన్వాడీ టీచర్లు 6 నెలల లోపు వయసున్న పిల్లల గృహ సందర్శన నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ కల్పన మెడికల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్ సఖి సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# పల్లెల్లో ఎన్నికల "సందడే...సందడి"

**- జడ్పిటిసి, ఎంపిటీసీ స్థానాల్లో పోటీకి ముమ్మర యత్నాలు**

**- వేర్వేరుగా ఒంటరి పోరుకు సిద్ధమంటున్న పార్టీలు**

**- నామినేషన్ల తర్వాత పొత్తులు కుదిరే ఛాన్స్**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :**

స్థానిక సంస్థలైన జడ్పిటిసి, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎన్నికల కమిషన్ ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం రిజర్వేషన్ల ప్రక్రియను కూడా ప్రకటించింది. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వం సమాయత్తమైంది. న్యాయస్థానాల్లో రిజర్వేషన్ల తీర్పు కోసం సైతం మరోవైపు అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నికలు జరుగుతాయనే చర్చ మాత్రం గ్రామాల్లో జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే రిజర్వేషన్ల ప్రాతిపదికన మండలంలోని జడ్పిటిసి స్థానంతో పాటు, మొత్తం 10 ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు ఆయా ప్రాంతాల్లోని పలువురు ఉత్సాహం చూపుతున్నారు. ప్రధాన పార్టీల తరఫున పోటీ చేసేందుకు చాలా మంది ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ తరపున జెడ్పిటిసి స్థానానికి పోటీ చేసేందుకు నలుగురు, ఐదుగురు అభ్యర్థులు ముందుకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక్కో మండలం నుంచి జెడ్పిటిసి స్థానానికి ముగ్గురు పేర్లను పంపించాలని కింది స్థాయి నాయకత్వాన్ని ఆదేశించింది. ఇందుకోసం జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి నాయకత్వం ముగ్గురి పేర్లను అధిష్టానానికి పంపింది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ సైతం జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలకు ధీటైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ముమ్మర చర్చలు సాగిస్తోంది. అభ్యర్థుల విషయంలో ఇప్పటికే ఒక కొలిక్కి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం పార్టీలు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసేందుకు సిద్ధం అన్నట్టు ప్రకటనలు చేస్తున్నాయి. ఎంపీటీసీ స్థానాల్లో సైతం పోటీకి ఆశావహులు సై అంటున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీలు ఆయా స్థానాల్లో ఎంపీటీసీ బరిలో నిలిపేందుకు అభ్యర్థులను ఖరారు చేసుకున్నట్లు కూడా తెలుస్తోంది. నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైతే ఒక్కసారిగా పత్రాలను దాఖలు చేసేందుకు కూడా నేతలు రాజకీయ సమాలోచనలు చేస్తున్నారు. ఇందుకోసం రాజకీయ, సామాజిక, ఆర్థిక సమీకరణలను సైతం ఎవరికి వారే అంచనా వేసుకుంటున్నారు. నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఉపసంహరణ గడువు నాటికి కొన్ని రాజకీయ పార్టీల మధ్య పొత్తుల అంశం ముందుకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. రాజకీయ పార్టీల మధ్య పొత్తుల అవగాహన కుదిరితే స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయం ఒక్కసారిగా వాడి వేడిగా మారనుంది. ఇప్పటికే పల్లెల్లో ఎక్కడ చూసినా ఎన్నికల ముచ్చట్లే వినిపిస్తున్నాయి. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల జనాల్లో సందడి చేస్తున్నాయి.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**- రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి**

**- అట్టహాసంగా ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభం**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**





క్రీడల్లో గెలుపోటములు సహజమని, రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కొత్తగూడెం ప్రకాశం మైదానం నందు 69 వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించి ప్రసంగిస్తూ... గెలుపోటములు సహజమని విజేతలైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, అదేవిధంగా ప్రతి క్రీడాకారుడు క్రీడల ద్వారానే బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని, క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏ విధమైన సహాయానికైనా డివైఎస్ఓ ద్వారా తనను సంప్రదించాలని ప్రసంగించి క్రీడాకారులను ఉద్దేశపరిచారు. బుధ, గురువారాల్లో రెండురోజులు నిర్వహించబడే పోటీలలో భాగంగా తొలి రోజు 17 సంవత్సరాల విభాగంలోని బాలబాలికలకు అదేవిధంగా గురువారం 14 సంవత్సరాలలోపు బాల బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, తరువాత ఉమ్మడి జిల్లా జట్టుతో కలిపి రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని క్రీడల సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ కుమార్ తెలియజేశారు. ఈ పోటీలలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి, డి సి ఈ బి సెక్రెటరీ నీరజ , సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులైన ప్రేమ్ కుమార్, యనమదల వేణుగోపాల్, యుగంధర్, స్టెల్లా, కవిత, వీరన్న, కృష్ణ, పామర్తి శ్రీనివాస్ అంపైర్లు గా వ్యవహరించడం జరిగింది..

# స్థానిక సంస్థలు ఎన్నికల్లో తెలుగుదేశం ఒంటరి పోరు...

**- తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి హరీష్ చంద్ర..**

**సత్తుపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త :**

ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించనున్న దృష్ట్యా తెలుగుదేశం పార్టీ సత్తుపల్లి నియోజకవర్గంలో ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేనిహరిశ్చంద్ర తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన హరిశ్చంద్ర మాట్లాడుతూ ఈ నెలలో మొదట ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలకు 23, 27 తేదీల్లోరెండు విడతల్లో, సర్పంచులకు మూడుదశల్లో ఎన్నికలు జరుగుతుండగా తొలి దశగా ఈనెల 31, రెండో దశ వచ్చే నెల నాలుగు మూడో దశ వచ్చే నెల ఎనిమిదో తేదీ ల తో జరిగే ఈ ఎన్నికలకు కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీలతో సంబంధం లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని అందుకు కార్యకర్త లు నాయకు లు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గానికి తెలుగుదేశం కంచుకోటని ఈ ఈ నియోజకవర్గంలో ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రులుగా పరిపాలన చేసిన చరిత్ర ఉందని, అలాంటి చరిత్రను ఈ స్థానిక సంస్థలఎన్నికల్లో తిరిగి పార్టీకి పూర్వవైభవంతీసుకురావాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులు కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసే తెలుగుదేశం జెండా ఎగరవేయాలని ఆయన పిలుపు నిచ్చారు. స్థానిక సంస్థల్లో పోటీ చేయటానికి ఉత్సాహవంతులు అయినటువంటి వాళ్లు సిద్ధంగా ఉండాలని హరిచంద్ర సూచించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కాకర్ల రంగారావు, జాస్తి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వినుకొండ రమేషు, పోట్రు వెంకట రామారావు, మహిళా నాయకురాలు పలగాని రమ్య, మల్లూరు మోహన్, తిమ్మిరి రాంబాబు, రాచర్ల చంద్రశేఖర్ మోహన్ రావు కొంగల చెన్నకేశవరావు ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.



# ప్రతి అంగన్‌వాడీ కేంద్రం బాలల సమగ్రాభివృద్ధికి కేంద్రబిందువుగా మారాలి

**- ప్రకాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**




కొత్తగూడెంలో ప్రకాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారుల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పర్యవేక్షణ, విద్యా కార్యక్రమాల అమలు వి ద ా న ా ల న ి ం సమీక్షి ంచారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, పిల్లలకు సమయానికి ఆహారం, పాలు, గుడ్లు అందజేయాలని ఆదేశించారు. అలాగే, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు అందించే పోషకాహార పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా అనే విషయంపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ భవనం పరిశుభ్రత, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, నేర్చుకునే సామగ్రి వాడకం తదితర అంశాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం బాలల సమగ్రాభివృద్ధికి కేంద్రబిందువుగా మారాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అంగన్వాడీ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక ఎన్నికల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

**- కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన**

**- మధిరలో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**మధిర అక్టోబర్ 8 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా పూర్తి అయ్యేలా అధికార యంత్రాంగ పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో ఆయన పర్యటించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లో భాగంగామధిర ఎర్రుపాలెం బోనకల్ మండలాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాన్ని మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోఏర్పాటు చేసిన క్రమంలో ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ బ్యాలెట్ బాక్సుల భద్రత, ఏర్పాట్లను పర్యవేక్షి ంచి అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో జరుగుతున్న ప్రిసైడింగ్ ఆఫీసర్లు సహాయ అధికారుల తొలి విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శిక్షణ కార్యక్రమానికి హాజరుకాని వారిపట్ల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పనిచేయాలని కోరారు. అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలు ఏర్పాట్లు పోలింగ్ బూతుల వారీగా సమీక్షల పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, అదనపు పోలీస్ కమిషనర్ ప్రసాదరావు, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, ఆర్డీవో నరసింహారావు, మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మున్సిపల్



# పెండింగ్లో ఉన్న పదవీ విరమణ ప్రయోజనాలకై దశల వారి పోరాటానికి సన్నద్ధం...

**- విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం...**

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 8(ప్రభాతవార్త):**

పెండింగ్లో ఉన్న పదవీ విరమణ ప్రయోజనాలకై దశల వారి పోరాటానికి సన్నద్ధం కావాలని సంఘం అధ్యక్షులు రుద్ర వెంకటరమణ అన్నారు.బుధవారం నగరంలోని కవిరాజ నగర్ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలోని వేడుకల మందిరంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి రుద్ర. వెంకట నారాయణల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో విశ్రాంత ఎస్పై వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, విశ్రాంత అదనపు ఎస్పీలు ఎస్ వి ప్రతాపరెడ్డి, బిల్లా అశోక్ కుమార్, ఆర్ సాయి బాబా విశ్రాంత డిఎస్పీలు కే నర్సయ్య, ఈశ్వరయ్య, ఆకుల వెంకయ్య మరియు విశ్రాంత సిఐలు, ఎస్సైలు మాట్లాడుతూ పదవీ విరమణ చేసి రెండు సంవత్సరములు కావస్తున్నా పెన్షన్ తప్ప, ఇతర రిటైర్మెంట్ ప్రయోజనాలను ప్రభుత్వం పెండింగ్లో ఉంచినందున విశ్రాంత పోలీసు కుటుంబాలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కొందరు చనిపోయారని, ప్రజారక్షణలో 40 సంవత్సరాల పైన సర్వీస్ కాలము పూర్తిచేసి ప్రాణాలను ఒడ్డి తీవ్రవాదాన్ని ఉగ్రవాదాన్ని రాష్ట్రంలో లేకుండా చేసిన తమను ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని, ప్రభుత్వం కళ్ళు తెరిపించడానికి దశల వారిగా ధర్నా, రిలే నిరాహార దీక్షలు మరియు వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా నిరాహార దీక్షల వంటి ఉద్యమాలు నిర్వహించాలని, జిల్లాకు ముగ్గురు ముఖ్యమైన మంత్రులు క్యాబినెట్లో ఉన్నా వారికి ప్రయోజనం చేకూరడంలేదని అన్నారు. అనంతరం 80 సంవత్సరములు పూర్తి చేసుకున్న విశ్రాంత పోలీసు అధికారులు కే. దక్షిణామూర్తి,పి. కృష్ణమూర్తి,ఎండి రిసాలుద్దీన్, ఎస్ కేశవులు,



గులాం మొయినుద్దీన్, ఆర్ వెంకటేశ్వర్లు, సయ్యద్ షబ్బీర్ అలీ, ఎస్ కృష్ణ, కే నరసయ్య, ఎండి యూసుఫ్ మియా, ఈ.కృష్ణమూర్తి, యం. వెంకట్రావు, కే ప్రభాకర్, జమీల్ పాషా, నరసరాజు, రవీందర్ రెడ్డి,ఎస్కే జానీ మియాలకు ఘనంగా సన్మానం చేసి వారి సుదీర్ఘ జీవిత ప్రయాణాన్ని కొనియాడినారు. సంఘం బలోపేతానికి విశ్రాంత ఏఎస్ఐ శీలం పిచ్చిరెడ్డి 50వేలరూపాయల నగదు విరాళంగా అందజేసినారు. విశ్రాంత పోలీస్ అధికారుల ఆరోగ్య పరిరక్షణలో ఉచిత సేవలు అందిస్తున్న స్తంభాద్రి హాస్పిటల్ వైద్యులకు మరియు ఇతర వైద్యులకు సంఘం కృతజ్ఞతలు తెలిపినది. కార్యక్రమానికి ముందు శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరము విక్రమ్ సింగ్ నాయకత్వంలో జరిపి సభ్యులందరికీ కంటి పరీక్షలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు కే సోమయ్య, ఎస్ సంజీవరావు, బి నాగేశ్వరరావు, జయకర్ బాబు, సిహెచ్ రంగారావు గులాం దస్తగిరి,బి చంద్రశేఖర రావు, ఎస్ కే సిద్దయ్య, కె వెంకటేశ్వర్ రెడ్డి, బి హరి సింగ్, కె దావీదులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం

**- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్**

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

**ఖమ్మం అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

గ్రామ రాజకీయాలను శాసించే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యమైనవని,ఇవి నాయకులకు ఆక్సిజన్ వంటివని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా,ఏ రూపంలో వచ్చినా బీఆర్ఎస్ సిద్ధమేనని, విజయఢంకా మోగించడం తథ్యమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఖమ్మంలో బుధవారం సప్తపది ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన సన్నాహాక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,22 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి రాష్ట్రం 10 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక,మన నాయకులు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక గొప్పగా చక్కదిద్దుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు అలవికాని 432 హామీలిచ్చి,వాటిని అమలు చేయకుండా,ప్రతిపక్ష నాయకులు,పాత్రికేయులపై అక్రమంగా కేసులు పెడుతూ "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నారని ఎంపీ రవిచంద్ర తూర్పారబట్టారు.ప్రజలు ఛీత్కరించుకుంటుండడంతో దిక్కుతోచని పాలకులు తమలో తాము గొడవలు పెట్టుకుంటూ మరింత పల్చనవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అధికార పక్షం నాయకుల ప్రోద్బలంతో కేసులు బనాయిస్తున్నా భయపడవద్దని,ఖమ్మం జిల్లా



పోరాటాల ఖిల్లా అని,మన నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై కూడా కేసులు పెట్టడం జరిగిందన్నారు.సీనియర్ జర్నలిస్టు సాంబశివరావుపై కేసు పెడితే పాత్రికేయులందరూ ఐకమత్యాన్ని చాటి చెప్పి ఆయనకు బాసటగా నిలిచారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.అదే సంఘటిత శక్తిని మనమందరం కూడా ప్రదర్శిస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల అధికార పార్టీ నుంచి రాష్ట్రమంతటా కూడా బీఆర్ఎస్ లోకి బాగా వలసలు పెరిగిపోయాయని, ఒక నెల రోజులు మనమందరం కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి,బానోతు చంద్రావతి, జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ, బమ్మెర రాంమూర్తి, పగడాల నాగరాజు, తిరుమలరావు, బెల్లం వేణుగోపాల్, బానోతు మంజుల, కట్టా అజయ్ కుమార్, గిరిబాబు, కట్టా కృష్ణార్జునరావు తదితరులు ప్రసంగించారు.

# ప్లాస్టిక్ రహిత ఖమ్మం వైపు మరో ముందడుగు

**- మేయర్ నీరజ చేతుల మీదుగా జ్యూట్ బ్యాగుల పంపిణీ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 08:**

ప్లాస్టిక్ రహిత ఖమ్మం నిర్మాణ దిశగా మరో మంచి కార్యక్రమం నిర్వహించబడింది. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ చాంబర్లో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఖమ్మం పబ్లిక్ స్కూల్ చైర్మన్ కిషోర్ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ పారిశుద్ధ్య జవానులకు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లకు పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను మేయర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్రమైన ముప్పు. భవిష్యత్తు తరాలకు పచ్చదనాన్ని కాపాడాలంటే ఇప్పటినుంచే మార్పు ప్రారంభించాలి. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని మానుకుని జ్యూట్ బ్యాగ్‌లను ఉపయోగించాలి అని పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచనలు, మార్గదర్శకత్వం మేరకు శుభ్రమైన, పచ్చదనంతో నిండిన, ఆరోగ్యకరమైన ఖమ్మం నగర నిర్మాణం కార్పొరేషన్ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. ప్రజల సహకారంతో ప్లాస్టిక్ రహిత ఖమ్మం సాధ్యమవుతుందని



విశ్వాసం వ్యక్తం చేశారు.ఖమ్మం పబ్లిక్ స్కూల్ చైర్మన్ కిషోర్ మాట్లాడుతూ, సేవా దృక్పథంతో సమాజంలో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడం మనందరి బాధ్యత. ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణానుకూల వస్తువులు వాడాలి అని అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.




# కత్తి నెహ్రూకు శెట్టి ఘన సన్మానం

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 8(ప్రభాతవార్త):**



ప్రభుత్వ ఉద్యోగం నుండి పదవి విరమణ పొందిన కత్తి నెహ్రూను కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు సన్మానించారు.ఈ సందర్భంగా శెట్టి రంగారావు మాట్లాడుతూ..విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ లో సుదీర్ఘ కాలం పనిచేసి అనంతరం కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్, ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన రాపర్తి రంగారావు నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ లో పనిచేస్తూ ఉద్యోగం సాధించి పట్టుదలతో ఎదిగిన కత్తి నెహ్రూ అదే పట్టుదలతో ఉద్యోగ బిసి సంఘాలలో పనిచేసిన ఘనత వుందాని నేడు పదవి విరమణ పొందిన తరువాత బిసి వర్గాల ఐక్యత కోసం మరింతగా శ్రమించాలని కోరారన్నారు.

# ఉండవల్లి తన నివాసంలో ఖమ్మం టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ

**రఘునాధపాలెం అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



తెలంగాణ తెలుగుదేశంపార్టీ కీలక నాయకులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో పార్టీ పరిస్థితులు, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో టీడీపీ స్థితిగతులు, నాయకుల సమన్వయం, కేడర్ చైతన్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు, జిల్లాలో పార్టీని మరింత బలపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రతి గ్రామంలో టీడీపీ పతాకం ఎగరాలన్నదే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు, విజయాలు మరింత బలంగా ప్రతిధ్వనించేలాగా కృషి చేయాలని ఖమ్మం బాధ్యులు జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు తో అన్నారు, అనంతరం పార్టీ పునరుజ్జీవనానికి కొత్త వ్యూహాలతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబు స్పష్టం చేశారు, ఈ సమావేశంలో చంద్రబాబు ఖమ్మం జిల్లా నాయకుడు వనమా వాసును ప్రత్యేకంగా అభినందించారు. ఖమ్మం జిల్లాలో టీడీపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తూ కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపుతున్న వాసు కృషిని సీఎం ప్రశంసించారు, ఖమ్మం రాజకీయాల్లో టీడీపీకి తిరిగి ఊపునివ్వడానికి వాసు చూపుతున్న కృషి గమనించదగ్గదని తెలిపారు, పార్టీ కోసం వాసు చేస్తున్న కృషి కొనసాగించాలని సూచించారు. వాసు చేపడుతున్న కార్యక్రమాలు స్థానిక స్థాయిలో జరుగుతున్న మార్పులను జిల్లా నేతలు చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో టీడీపీ బలోపేతానికి కేడర్ పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు, వాసును తనతో నిరంతరం టచ్‌లో ఉండాలని పార్టీ కార్యక్రమాలపై నేరుగా సమాచారం పంచాలని సూచించారు. టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది, ఖమ్మం జిల్లాలో టీడీపీకి ఇది కొత్త ఊపునిచ్చే పరిణామంగా నేతలు భావిస్తున్నారు, చంద్రబాబు సూచనలతో ఖమ్మం జిల్లాలో పార్టీకి నూతన జోష్ వచ్చిందని టీడీపీ వర్గాల్లో హర్షం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులు ఉంటాయి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08 :




రాజకీయ విధానాలకు లోబడే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులు ఉంటాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో దామల్ల వెంకన్న అధ్యక్షతన మండలకమిటీ శాఖా కార్యదర్శుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీకి వ్యతిరేకంగా కలిసివచ్చే ప్రజాతంత్ర లౌకికపార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన కుదుర్చుకుంటామన్నారు. నిజాయితీతో స్వచ్ఛమైన ప్రజాపాలన అందించేందుకు సీపీఎంతో కలిసివచ్చే లౌకికశక్తులను కలుపుకొని ముందుకు వెళ్తామన్నారు. పార్టీ సంస్థాగతంగా బలమున్న ప్రతీచోట అభ్యర్థులను నిలబెడుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, నెల్లూరు నాగేశ్వరరావు సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, మడి నర్సింహారావు, నాగమణి, రాజు, పద్మ, కుంజా నర్సింహారావు, శ్రావణ్‌కుమార్, గౌరి, ఉత్తమ్, భీమయ్య, కతీజాబేగం, నిర్మల, సుదర్శన్, మల్లేష్, తాటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




## క్యాంటీన్లలో నాణ్యతాప్రమాణాలు మెరుగుపరచాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరుఓసీ క్యాంటీన్‌లో అందజేసే అల్పాహారంలో నాణ్యతాప్రమాణాలు మరింత మెరుగుపరచాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం గని మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిగెల నాగేశ్వరరావు, సంపత్‌కుమార్, రమేష్, మస్తాన్, మురళీకృష్ణ, ప్రసాద్, సుధాకర్‌యాదవ్, వీరయ్య, వినోద్, సతీష్‌కుమార్, నాయుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొల్ల స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

**- మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతి, సీఐ నాగబాబు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08 :



మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో మొల్ల స్వచ్ఛంద సేవాసంస్థ సేవలు అభినందనీయమని మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతి, సీఐ పాటి నాగబాబు, మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాద్‌లు అన్నారు. మణుగూరు జడ్పీబాలికల ఉన్నతపాఠశాలలో మొల్ల స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత డిక్షనరీల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు డిక్షనరీలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతశిక్షరాలు అధిరోహించాలన్నారు. పిల్లల అవసరాల కోసం స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు గంగాధర వీరయ్య, సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్‌రావు, బీరం సుధాకర్‌రెడ్డి, పొలిచలం గీత, తమ్మిశెట్టి సాంబశివరావు, నీమ్మనగోటి వీరయ్య, అనిత, మల్లయ్య, నర్సింహారావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, జ్యోతి, దేవమణి, తరంగిణి, సత్యనారాయణ, రాజకుమారి, నర్సారావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో సహపంక్తి భోజనాలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08 :



అశ్వాపురం ఆరీఫాఅండ్‌రోష్నీ వృద్ధాశ్రమంలో మణుగూరు ఏరియా పీకేఓసీ-2 ఎస్అండ్‌డీ ఎలక్ట్రికల్ మెయిటెనెన్స్ సెక్షన్‌లో పనిచేస్తున్న నాగుల సతీష్-రజిత దంపతుల పిల్లల జన్మదిన వేడుకల్లో భాగంగా సహపంక్తిభోజన కార్యక్రమాన్ని నిర్వహించి పండ్లు, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ నాసర్‌పాష, నాగుల జ్యోతి, ఆసోద పద్మ, సుగుణ, వెంకటి, రవికుమార్, మహేష్, గాయత్రీ, వృద్ధాశ్రమ నిర్వాహకులు షేక్ మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రోత్సాహం అందజేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో స్పెషల్ ఇన్సెంటీవ్ ప్రత్యేక ప్రోత్సాహకం బ్యాంక్ ఖాతాలో జమకాని కాంట్రాక్టు కార్మికులకు, ప్రైవేటు డ్రైవర్లు, సోలార్ విద్యుత్ ప్లాంటు కాంట్రాక్టు కార్మికులకు వెంటనే జమచేయాలని కోరుతూ బుధవారం కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో ఏరియా పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ నాసర్‌పాష, దయాకర్, దుర్గ, వెంకటరమణ, రమాదేవి, రాజు, గురుమూర్తి, వీర్రాజు, సాంబశివరావు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలకమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08 :



ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల నూతనకమిటీని బుధవారం ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులుగా మడి రమేష్, ప్రధాన కార్యదర్శిగా మడకం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కోండ్రు నాగేందర్, కంగాల ప్రవీణ్, గౌరవ అధ్యక్షులుగా కొమరం కోటి, కోశాధికారిగా మడకం ప్రవీణ్, మణుగూరు డివిజన్‌కమిటీ అధ్యక్షులు సోలం హరిశంకర్, ప్రధాన కార్యదర్శి తుర్రం రవికుమార్, రాంబాబు, కోటేష్, రాము, సురేష్, సంపత్, కుమారస్వామి, మల్లయ్య, శేఖర్, శ్రీను పాల్గొన్నారు.

## మద్యం టెండర్లకు నోటిఫికేషన్ విడుదల

**- మణుగూరు ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో 15షాపులకు ధరఖాస్తుల ఆహ్వానం**

**- ఎక్సైజ్ సీఐ ఆర్.రాజిరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08 :

తెలంగాణ వ్యాప్తంగా నూతన మద్యం పాలసీ విధానాలకు అనుగుణంగా 2సంవత్సరాల కాలపరిమితితో లాటరీద్వారా మద్యం షాపుల కేటాయింపుకు బుధవారం నోటిఫికేషన్ విడుదలైనట్లు మణుగూరు స్టేసన్‌హౌస్ ఆఫీసర్ రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్‌లో భాగంగా 2025-27 ఆర్థిక సంవత్సరానికి గాను 2సంవత్సరాల కాలపరిమితితో లాటరీద్వారా లైసెన్సులు జారీ జరుగుతుందని ఆయన తెలిపారు. మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాల పరిధిలో 15షాపులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. మణుగూరు మండల పరిధిలో బందారుగూడెం 6మద్యం షాపులు(ఎస్టీ ఏజెన్సీ), గుట్టమల్లారంలో 2షాపులు (ఎస్టీ ఏజెన్సీ), అశ్వాపురం, గొల్లగూడెం 2మద్యం షాపులు (ఎస్టీ ఏజెన్సీ), మొండికుంట-1(గౌడ), పినపాక మండలం ఏడూళ్లబయ్యారంలో 2షాపులు(ఎస్టీ ఏజెన్సీ), జానంపేట-1 (ఎస్టీ ఏజెన్సీ), కరకగూడెం మండలం కరకగూడెం-1 (ఎస్టీ ఏజెన్సీ)కి కేటాయించినట్లు మొత్తం 15షాపులకు ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా గెజిట్ జారీచేయబడిందన్నారు. ఆసక్తికర ధరఖాస్తుదారులు రూ.3లక్షల డీడీ, చలానా, మూడు కలర్‌పాస్‌పోర్ట్‌సైజు ఫోటోలు, స్వీయదృవీకరణ కలిగిన ఆధార్, పాన్‌కార్డులను విధిగా ధరఖాస్తుతో జతపరచాలని ఆయన కోరారు. ఇట్టి మద్యం షాపులకు ధరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 18వ తేదీ సాయంత్రం 5గంటల వరకు జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయం బాబూక్యాంప్, కొత్తగూడెం, ఎక్సైజ్ కమిషనర్‌వారి కార్యాలయం, ఆబ్కారీభవన్ నాంపల్లి, హైదరాబాద్ నందు స్వీకరించబడునని తెలిపారు. షాపుల కేటాయింపు ప్రక్రియ అక్టోబర్ 23న ఉదయం 11గంటలకు కొత్తగూడెం క్లబ్ కొత్తగూడెం నందు కలెక్టర్ సమక్షంలో డ్రా తీయబడుతుందని తెలిపారు.

## పరిశుభ్రతపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్08 :** మణుగూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కమలాపురం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషనమాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీస్త్రీలకు, తల్లులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జయలక్ష్మి, సూపర్వైజర్లు సుశీల, వెంకటలక్ష్మి, శ్రావణి, సుజాత, సులోచన తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్‌కి మల్లెమడుగు విద్యార్థి

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 8(ప్రభాతవార్త):



సంగారెడ్డి జిల్లా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో అక్టోబర్ 10,11,12, తేదీల్లో జరుగనున్న ఫుట్బాల్ ఛాంపియన్ పోటీల్లో ఖమ్మం అర్బన్ మల్లెమడుగు జడ్.పి.హెచ్.ఎస్ చెందిన విద్యార్థిని ఎంపికయింది. మంగళవారం ఉదయం మున్సిపల్ స్పోర్ట్స్ పార్క్ ఫుట్బాల్ టార్ఫ్ కోర్టు ఖమ్మం లో ఎస్.జి.ఎఫ్. అండర్ 19 బాలికల ఫుట్బాల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా టీం ఎంపిక లో మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి షేక్ నసిమ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. నసిమ గత సంవత్సరం ఎస్.జి.ఎఫ్.అండర్ 17 రాష్ట్ర స్థాయి బాలికల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్నదని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి అండర్ 19 బాలికల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి ఓ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సాంబమూర్తి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేలు,59,60 డివిజన్ కార్పొరేటర్స్ లలితా రాణి, నిరంజన్, గ్రామ పెద్దలు బొజర్ల సూర్యం, కృష్ణమూర్తి, కృష్ణ, జానీమియ, తాటికొండ శ్రీనివాస్, తిరుపతిరావు, వైకుంఠచారి, పాఠశాల ఉపాధ్యాయులు నసిమ కు ప్రత్యేక అభినందనలు

## బీఎస్పీ అన్ని స్థానంలో పోటీ చేస్తుంది

**- బీఎస్పీ నాయకులు కాంపాటి నరేష్**

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



బహుజన సమాజ్వాది పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీకి అభ్యర్థులు నిలబడతారని బహుజన్ సమాజ్ వాది పార్టీ నాయకులు కాంపాటి నరేష్ అన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పార్టీ ఏనుగు గుర్తు మీదనే అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టి, బహుజనలు, మైనార్టీలు ప్రజలు ఓటు అనే ఆయుధాన్ని సరైన పాలన కోసం వినియోగించాలన్నారు. వ్యవస్థను మార్చగల సత్తా ఓటుకుందన్నారు. మిగతా పార్టీల మీద ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను కలిసి ఓటు పై చైతన్య పరుస్తామన్నారు. బహుజన్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశం లో అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం ఆధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులు సరియైన జీతాలు పొందలేక అర్ధాకలితో ఆరు నెలల జీతాలు మాత్రమే పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ అర్హతలు కలిగి ఉన్నప్పటికీ వేతనాలలో మాత్రం విచక్షణ ఉందని వాపోయారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను యూనివర్సిటీ అధికారులు వీలైనంత త్వరగా పరిష్కరించాలని వీసి ఆచార్య ప్రతాప్ రెడ్డిని రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రంను కలిసి సమస్యలు ఏకరువు పెట్టగా మీ సమస్యలు పరిష్కరించడానికి మావంతు ప్రయత్నం చేస్తున్నామని అదేవిధంగా అధ్యాపకుల పదవి విరమణ వయస్సు రెగ్యులర్ కాంట్రాక్టు అధ్యాపకులతో సమానంగా 65సంవత్సరాల వరకు పార్ట్ టైం అధ్యాపకులకు కూడా పొడిగింపు కొనసాగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఆధ్యాపకుల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేయాలనేది రొటీన్‌గా జరిగే పని అయినప్పటికీ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా కన్వర్షన్ చేసే విషయంలో పార్ట్ టైం అధ్యాపకుల సమస్య రాష్ట్ర వ్యాప్త సమస్యగా చూపెట్టడానికి ప్రయత్నం చేస్తూ పార్ట్ టైం అధ్యాపకులను కన్వర్షన్ చేయకుండా ఆపుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ డాక్టర్ శ్రీధర్ బుర్ర. డాక్టర్ నివాస్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకుతో ఆర్ట్స్ కాలేజీ ఎంఓయు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :**



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ట్రైనింగ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇండియా పోస్ట్‌పేమెంట్స్ బ్యాంకుతో మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (ఎంఓయు) చేసుకున్నామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఎంఓయు ద్వారా ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నగరంలో హనుమకొండ పోస్ట్ ఆఫీస్‌లలో పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ఇంటర్షిప్ పొందే అవకాశం కలుగుతుందన్నారు. భారత ప్రభుత్వంతో ఆమోదింపబడ్డ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ డిహెచ్ఎస్ హనుమకొండ బ్రాంచ్ ద్వారా ఈ ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎల్. జితేందర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్, ప్రమోద్, సీనియర్ మేనేజర్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్,డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ఎ.సరిత, డాక్టర్ బి.సరిత, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ గిరి పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాలగోపాల్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :**



21వ శతాబ్ధపు ప్రత్యేక వ్యక్తి.. బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కే.బాలగోపాల్ అని హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కృష్ణదేవరావు అన్నారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో బుధవారం నిర్వహించిన డాక్టర్ బాలగోపాల్ 15వ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో బాలగోపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, అతిథులను ఉద్దేశించి స్మారక ఉపన్యాసం చేశారు. ఎన్నో ఆర్టికల్స్, కేసులను ఉదహరించారని, రాజ్యాంగవాదం లోతైనదని, రోజువారి వ్యవహారాలలో రాజ్యాంగ వాదం ఉందన్నారు. పవర్ రెగ్యులేట్ కావాలని,నేర నియంత్రణ, నేర ప్రక్రియ మధ్య సంఘర్షణ ఉందన్నారు. చట్ట సంబందిత వ్యక్తుల, పోలీస్ వ్యక్తుల మధ్య సంఘర్షణ ఉందన్నారు. క్రిమినల్ జస్టిస్ నిర్వహణలో పోలీస్ మొదటి ఏజెన్సీ అని, నేర నియంత్రణ చట్టం కాగితలపైనే అన్నారు. ఆచార్య జి. హరగోపాల్ మాట్లాడుతూ బాలగోపాల్ ధృక్పదం సమాజం కేంద్రంగా ఉంటుందన్నారు. నేటి యువత ఆయన స్పూర్తిని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య వి.ఎస్. ప్రసాద్, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం డాక్టర్ బాలగోపాల్ రచనలకు సంబందించిన పుస్తకాలను విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంధలయంకు బాలగోపాల్ సతీమణి వసంతలక్ష్మి అందించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం స్మారక ఉపన్యాస కర్తను సభకు పరిచయం చేయగా, కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, అతిధులు పాల్గొని బాలగోపాల్‌కి నివాళి అర్పించారు.

## విద్యుత్ బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేయాలి

**స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్**

**అక్టోబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



మంగళవారం స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జోనల్ స్థాయి వర్క్ షాప్ హనుమకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ వర్క్ షాప్ కి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వీరాంజనేయులు, వి. ఎస్. రావు లు హాజరైనారు. ఈ సందర్భంగా డిపోలలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి డిపో మేనేజర్ లకు వినతిపత్రం లు ఇవ్వాలని సూచించారు. పని భారం తగ్గించాలని, ముఖ్యంగా విద్యుత్ బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసేలాగా విధానం మార్చి నిర్వహించాలని, 2017 పిఆర్సి ఏరియర్స్, గ్రాడ్యుటి వెంటనే విడుదల చేయాలని, ఆర్థికపరమైన అంశాలు 2021, 2025 పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని, హైయ్యర్ పెన్షన్ లో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవీందర్ రెడ్డి , జిల్లా సిఐటియు కార్యదర్శి రాగుల రమేష్, సిఐటియు ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎస్ డబ్ల్యూ ఎఫ్ జోనల్ కార్యదర్శి లింగమూర్తి, జోనల్ అధ్యక్షులు రామ్ చందర్, జోనల్ ఉపాధ్యక్షులు మల్లయ్య, జోనల్ సహాయ కార్యదర్శి ఎం. రాజయ్య, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లయ్య, ఉపేంద్ర చారి మరియు రాష్ట్ర, జోనల్, రీజియన్ నాయకులతోపాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు.

## పెన్షన్ సిఎంపిఎఫ్‌పై ట్రై పార్టీ సమావేశం..

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**



ఇల్లందు ఏరియా లోని సింగరేణి అధికారులకు, సి.యం.పి.ఎఫ్ అధికారులకు మరియు కార్మిక నాయకుల మధ్య స్థానిక వై.సి.ఒ.ఎ. క్లబ్ నందు ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య అధ్యక్షతన ట్రై పర్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజినల్ కమీషనర్స్ కే.వంశీధర్ కమీషనర్ యం.కనకమ్మ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు ఇల్లందు ఏరియా లోని సి.యం.పి.ఎఫ్ సంబందిత సమస్యలను, కాంట్రాక్టు ఉద్యోగుల సి.యం.పి.ఎఫ్ సంబందిత సమస్యలు, విడో పెన్షన్ సమస్య లపై చర్చించారు. సి.యం.పి.ఎఫ్ సంబందిత సమస్యలను పరిష్కరించుటకు అసిస్టెంట్ కమీషనర్ కు విన్నవించుకున్నారు. అనతరం వారు మాట్లాడుతూ, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమము నిర్వహిస్తామని, పెన్షన్ , సి.యం.పి.ఎఫ్ సమస్యలు మా దృష్టికి వచ్చేయని వాటిని సకాలంలో నివృత్తి చేస్తామని అన్నారు. అలాగే ఉద్యోగులకు సమస్యలు ఉన్నట్లయితే నేరుగా సి.యం.పి.ఎఫ్ కార్యాలయంలో సంప్రదించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమమునకు డి.జి.యం (పర్సనల్) అజ్మీర తుకారాం, డిజియం (సివిల్) రవికుమార్, డిజియం (యఫ్ ఏ) మధు బాబు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి.శ్యాంప్రసాద్, ఎంఫోర్సుమేంట్ ఆఫీస్ వి.సులోచన, సెక్షన్ ఆఫీసర్ బి.యల్. వెంకటేశ్వర్లు గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘం ఉపా అధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, సంక్షేమ అధికారులు ఇక్బాల్ షరీఫ్, అశోక్, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలపై రైతులకు అవగాహన

**టేకులపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



ప్రభుత్వం 2025 26 సంవత్సరానికి ప్రకటించిన మద్దతు ధరలపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. బుధవారం టేకులపల్లి మండలంలోని 9వ మైళ్ళు తండా, బుద్ధ తండా గ్రామాల్లో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్, సూపర్వైజర్లు శ్రీనివాసరావు, మధు, రంజిత్, రవిలు రైతులను కలిసి ధరలపై చైతన్యపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి పంటను విక్రయించాల్సిన తీరు పై అవగాహన కల్పించమన్నారు. మద్దతు ధరపై రైతులను కలిసి బ్రోచర్స్ అందజేయడం జరిగిందన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే రైతులు తమను సంప్రదించాలని సూచించామన్నారు.



ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) జడ్పీటీసీ అభ్యర్థిగా గుడ్ల వెంకటేశ్వరరావు పేరును పార్టీ పరిశీలన.

ఏన్కూరు,అక్టోబర్ 08, ప్రభాత వార్త :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏన్కూరు జడ్పీటీసీ (జనరల్) స్థానం నుంచి సీపీ ఐ(ఎం) అభ్యర్థిగా గుడ్ల వెంకటేశ్వరరావు పేరును పార్టీ పరిశీలిస్తోంది.పొత్తులు కుద రని పక్షంలోనూ బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని పార్టీ భావిస్తుంది.విద్యార్థి ఉద్య మ నేతగా ప్రస్థానం ప్రారంభించిన గుడ్ల వెంకటేశ్వరరావు గత మూడు దశాబ్దాలుగా వామపక్ష ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.1996 సంవత్సరములో సీపీ ఎం సభ్యత్వం స్వీకరించి.. పార్టీకే అంకితమయ్యారు. గతంలో డీవైఎఫ్ఐ..సీఐటీ యూ మండల కార్యదర్శిగా పనిచేసి క్షేత్రస్థాయిలో గుడ్ల వెంకటేశ్వరరావు ప్రజలతో మమేక మయ్యారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు.. ప్రలోభాలకు లొంగకుండా పార్టీ సి ద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారు.



గతంలో సొసైటీ.. ఎంపీటీసీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ.. నిరంతరం ప్రజా క్షేత్రంలోనే ఉంటూ కొనసాగుతు న్నారు. ప్రజలకు సుపరిచితులైన గుడ్ల వెంకటేశ్వరరావు తన సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్నారు.మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామం లో ఉప సర్పంచ్‌గా పనిచేయడంతో పాటు..వ్యక్తి గతంగానూ అనేక సేవా కార్యక్ర మాలు చేపట్టారు.పలు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం.. రై తుల కోసం ఏటా తన సొంత ఖర్చులతో సాగునీటి కాలువలు..బాటసారుల దారు ల మరమ్మతులు చేయించడం.. వీధిదీపాలు..అంతర్గత రోడ్ల మరమ్మతులు.. ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువయ్యారు గు డ్ల వెంకటేశ్వరరావు.వృత్తిరీత్యా గత 20 ఏళ్లుగా ఎల్ఐసీ ఏజెంట్‌గా పనిచేస్తూ చైర్మ న్ క్లబ్ మెంబర్‌గా గుర్తింపు పొందారు.ప్రజాశక్తి..నవతెలంగాణ పత్రికల విలేఖర్ గా ను ఆయ న పనిచేశారు.ప్రస్తుతం మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా..ఎ ల్ఐ సీఏఓఐ వరంగల్ డివిజన్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సేవ దృక్పథం కలిగిన గుడ్ల వెంకటేశ్వరరావు వంటి వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎన్ను కుంటే మం డలానికి ఎంతో మేలు జరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతు న్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పోటీమిత్ర పార్టీలను కలుపుకొని ముందుకు నడుస్తాం

### టిడిపి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ

కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ అన్నారు.ఎన్నికల్లో మిత్ర పార్టీలను కలు పుకొని ముందుకు నడుస్తామని స్పష్టం చేశారు.బుధవారం మండల కేంద్రమైన కామేపల్లి లో నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో ఎన్నికలపై సుదీ ర్ఘంగా చర్చించారు. అనంతరం సత్య నారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి



రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మిత్ర పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని,పార్టీ ఆ దేశాలు లేకపోతే ఏ గ్రామానికి ఆ గ్రామం కలిసి వచ్చే పార్టీలతో ఒప్పందం కుదుర్చు కుంటామని తెలిపారు.ఈ సమావేశంలో మండల సీని యర్ నాయ కులు అజ్మీర హరి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంకి నవీ న్,ఉపాధ్యక్షులు బానోతు దేవేందర్ నాయక్,నాయకులు కొమ్మినేని సత్య నారా యణ, పగడాల వీరారెడ్డి,కర్నాటి రామ య్య,పుచ్చకాయల రామ కృష్ణ,దుద్దుకూరి వెంకట్,శంకర్ నాయక్,దేవండ్ల రాంబా బు, గురవ య్య, లక్ష్మయ్య,బత్తుల వెంకటే శ్వర్లు,మాధవ్ రావు,రంగారావు పాల్గొన్నారు.

## • కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించాలి

కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూ రియాను సరఫరా చేసి అందజేసి ఆదుకో వాలని రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు వింజం నాగభూషణం,సిపి ఎం మండల బాదావత్ శ్రీను బుధవారం డిమాండ్ చేశారు.అతివృష్టి వల్ల పత్తి పంట పూర్తిగా దెబ్బతింటుందని ఉన్న మిర్చి పంటను కాపాడుకోవడం కోసం రైతుల అనేక తంటలు పడుతు న్నారనిఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం రైతులపై వివక్షత చూపిస్తు ందని విమ ర్శించారు.రైతులకు సరిపడా యూరియా ను అందించాలని కోరారు.లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.మం డల స్థాయిలో రైతులకు సరిపడా యూరి యాను అందించే విషయంలో వ్యవసా య అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవా లని వారు కోరారు.

## బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు

కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



జస్టిస్ గవాయిపై చెప్పు విసిరిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో జస్టిస్ గవాయిపై లాయర్ చెప్పు విసరడం అంటే అది ఒక వ్యక్తి పై కాకుండా ,వ్యవస్థపై , అంతేకాక రాజ్యాంగం మీద దాడి లాంటిదని అభిప్రాయపడ్డారు. ఇది పూర్తిగా రాజ్యాంగ స్ఫూర్తి కి వ్యతిరేకమన్నారు. ఏదైనా విషయం ఉంటే చట్టపరంగా చూసుకోవాలి తప్ప, భౌతిక దాడులు చేయడం సరికాదన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని ,ప్రేరేపించిన వారిని చట్టపరంగా శిక్షి ంచాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాను చాటి చెప్పండి

### అత్యధిక స్థానాలను గెలిపించండి

### ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచార నిర్వహించండి

### మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపు

కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానా లను కైవసం చేసుకుని సత్తాను చాటి చె ప్పాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణు లకు పిలుపునిచ్చారు.కామేపల్లి మండ లం కొత్త లింగాల ఫంక్షన్ హాల్లో స్థానిక సంస్థల బరిలో నిలిపే అభ్యర్థుల ఎంపిక విషయమై మండల ముఖ్య నాయకులతో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావే శంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.గెలు పే లక్ష్యంగా కలిసికట్టుగా శక్తి వంచన లేకుండా నాయ కులు, కార్యకర్తలు



సైనికుల పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతో ముమ్మరంగా ప్రచార నిర్వహించి ప్రజలను చైతన్యవం తం చేసి ఓటర్లను ఓట్లు అభ్యర్థించాలని కోరారు.ఎన్నికలకు ముందు అనంతరం చేసిన వాగ్దానాల అమలులో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు.ఈ సమావేశంలో పార్టీ మండల మాజీ అధ్య క్షులు అంతోటి అచ్చయ్య,మండల ఉపా ధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,సా మా మోహన్ రెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, తీర్థాల చిదంబర రావు, కీసర విష్ణువర్ధన్ రెడ్డి, బట్టు శంకర్ నాయక్, శెట్టి శ్రీనివాసరావు, కాట్రాల రాంబాబు, చిప్పలపల్లి శ్రీనివాస రావు, ఆదూరి ప్రసాద్, కొనకంచి శంకర్‌రావు, ముత్యం రామకృష్ణ, ఏ.నరేష్,కె. సురేష్, ఎన్.సూర్య, మంగు నాయక్, రాయల వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి సత్య నారాయణ,పి.బాబు పాల్గొ న్నారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడిని ఖండించండి

కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై సనాతన ధర్మం అంటూ అగ్రకుల అ హంకారంతో దాడి చేయడాన్ని తీవ్రంగాఖండించాలని ప్రగతిశీల యువజన సం ఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ బుధవారం పిలుపునిచ్చారు.ఒక దళిత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయిపై బూటుతో జరిగిన దాడి భారత రాజ్యాం గం పై జరిగిన దాడి అని ఇది మన దేశానికి,రాజ్యాంగనికి అవమానకరం అన్నారు.దాడి యత్నం దేశములో పెరు గుతున్న అసహన,అమానుష, దళిత వ్యతిరేక ధోరణికి నిదర్శనం అని పేర్కొ న్నారు.ఆర్ఎస్ఎస్,బిజెపి పోషిస్తున్న అగ్ర కుల,మతోన్మాద,అనాగరిక, అమానవీక రణ,లౌకిక వ్యతిరేక ధోరణికి ప్రతిబింబం. ఈ దాడిపై కఠినంగా వ్యవహరించాలని, నిందితుడిపై,అతని వెనుక ఉన్న ప్రోత్సా హకులపై చర్యలు తీసుకోవాలని రాకేష్ డిమాండ్ చేశారు.

## తుమ్మల చెన్నారావును పరామర్శించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధపడుతున్న తుమ్మల చెన్నారావును అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం పరామర్శించారు. మండలంలోని గండుగులపల్లి లోని ఆయన నివాసంలో చెన్నారావును పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## అయ్యప్ప స్వామి పీఠం ప్రారంభోత్సంలో పాల్గొన్న ఎమ్మెల్యే

దమ్మపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

మండలంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అయ్యప్ప స్వామి పీఠం ప్రారంభోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె



ఆదినారాయణ పాల్గొన్నారు. బుధవారం మండలంలోని నాగుపల్లి గ్రామ ంలో గ్రామస్థులచే నిర్మించబడిన హరిహరాత్మజ పీఠంను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలు భక్తి భావంతో నిర్మించిన ఈ అయ్యప్ప స్వామి పీఠం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ పీఠం ద్వారా చక్కని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వామి మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో ఉద్యాన విద్యార్థుల ఆద్వర్యంలో అవగాహన

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

మండల మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మోజెర్ల ఉద్యాన



కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు రూరల్ హార్టికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ కార్యక్రమం లో భాగంగా రసాయన ఎరువులు, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్యాన పంటలలో వాడే వివిధ రకాల రసాయనాలు వాటి పై ఉండే గుర్తుల గురించి రైతులకు వివరించారు. అలాగే రసాయనాలు పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్య సాగర్, శివ, నేతాజి, అభినవ్, అజయ్, యశ్వంత లతో పాటు రైతులు పాల్గొన్నారు.

## వరి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి

ఏన్కూరు,అక్టోబర్ 08, ప్రభాత వార్త :

మండల పరిధిలోని జన్నారం..ఆరికాలపాడు.. కేసుపల్లి గ్రామాలలో వరి వ్యవసా య క్షేత్రాలను మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు సందర్శించారు. వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగుళ్లను అక్కడక్కడ గుర్తించారు.బ్యాక్టీరియా ఆ కు ఎండు తెగు ళ్ల వలన పిలక తొడిగే దశలో ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏ ర్పడి వాటి చు ట్టూ డాగు మచ్చలు మొదలై అంచుల వెంబడి అలలు మాదిరిగా పై నుండి క్రమేపి మట్టల వరకు వ్యాపిస్తాయిని అన్నారు.వరి సాగు గణనీయంగా పెరి గినప్పటికీ చీడ పీడల ప్రభావంతో అదనంగా పెట్టుబడి భారం మోయాల్సి వస్తుంద



న్నారు.విత్తన శుద్ధి చేయకుండా నాటడం..నాట్లు వేసిన తర్వాత115 రోజులు మ ధ్య తగిన మోతాదులో మందులు వాడకపోవడం. .వాతావరణంలో మార్పులు ఆకు పై నిలుస్తున్న తడి కారణంగా అగ్గి తెగులు వస్తుందని ఆయన అన్నారు.మోతాదు కు మించి యూరియా వినియోగించడం కూడా మరో కారణమని అన్నారు.పొలాల లో గట్ల పైన ఉన్న కలుపు మొక్కలు తొలగించకపోయిన..పిలకలు.. తొడిగే దశలో అగ్గి తెగులు ప్రభా వము చూపుతుందన్నారు.వరి ఆకులు మీద.. వెన్ను మెడ భాగా ల మీద ఆకులపై నూలు కండే ఆకారంలో గోధుమ రంగు మచ్చలు ఏర్పడుతున్నా యి అన్నారు.మచ్చల మధ్యలో బూడిద రంగు ఉంటుంది..అగ్గి తెగులు సోకిన ప్రా థమిక దశలలో గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన రైతులకు వివ రించారు.అగ్గి తె గులను నిరక్ష్యం చేస్తే పంట మెడ విరువు వచ్చే అవకాశాలు ఉంటా యని..అది జరిగితే కంకులు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని..తద్వారా దిగుబ డి తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.దీని నివారణకు నత్రజని ఎరువు లను వేయటం తగ్గించి ప్లాంటమేసిన్ 0.2 గ్రాములు..కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు కలిపి పిచికారి చేయాలని రైతులకు వివరించారు.అదే విధంగా పత్తి సీసీఐలో అ మ్ము కోవడం కోసం కిసాన్ కాపాస్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు తెలిపారు.వ్యవసాయ సంబంధిత సూచనలు..సలహాలు కొరకు వ్యవసాయ శాఖ వారి వాట్సాప్ గ్రూపును సబ్ స్క్రైబ్ చేసుకోవాలని రైతులకు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసా య విస్తరణ అధికారి బి.భవ్య,రైతులు కోలేటి వెంకటయ్య, చల్లగుండ్ల నరసింహా రావు,ఆలోతు రాధాకృష్ణ,కొల్లి కృష్ణయ్య,ఏనుమూల లక్ష్మి త దితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

### 30 వేల రూపాయల ఆర్థిక సహాయం

కారేపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త

కలిసి తిరిగిన స్నేహితులు తమ తోటి స్నేహితుడు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి అండగా నిలిచి 30 వేల రూపాయలు నిలిచి ఆర్థిక ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు అందజేశారు. తనతో పదో తరగతి చదివిన స్నేహితులు. సింగరేణి మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాలీమ్ సింగరేణి మండల కేంద్రం లోని ప్రభుత్వ జిల్లాపరిషత ఉన్నత పాఠశాలలో 1993 లో పదో తరగతి చదివాడు. గత నెల రోజుల క్రితం గుండె పోటుతో హైదరాబాద్ లో అతను మరణించాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బుధవారం నాడు వారి స్వగృహం పేరేపల్లి గ్రామానికి వెళ్లి వారి దశ దిన కర్మలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాటి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అంతా కలిసి జమ చేసిన రూ. ముప్పై వేల రూపాయలు ఖాలీమ్ భార్యకు,కుమారుడికి అందజేశారు.మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు..ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందుల ప్రసాద్,సాగర్,రాంబాబు, లక్ష్మణ్, శంకర్, భీమావరపు రవి, సి హెచ్ రమేష్, సామినేని రవి,డిందిగల రవి, పిచ్చయ్య, వేములూరి వీరభద్ర చారి, పులకాని దేవేందర్ రెడ్డి, గివర్ధన్ చారి తదితరులు పాల్గొన్నారు...



## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అధికారులు అవగాహన ఉండాలి

### పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

### ఎంపీడీవో శ్రీనివాసరావు

కారేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని : పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్అధికారుల పాత్ర చాలా కీలకమైనదని సింగరేణి మండల ఎంపీడీవో పి శ్రీనివాసరావు అన్నారు.సింగరేణి)మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల



సమావేశ మందిరంలో బుధవారం జరిగిన జడ్పిటిసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల విధులలో పాల్గొనే ప్రిసైడింగ్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు ఈ సందర్భంగా ఎంపీడీవో శిక్షణ అధికారులు మాట్లాడు తూపో లింగ్ అధికారులు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగా హన కలిగి ఉండాలన్నారు. మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎం యంత్రాల పనితీరు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ పాట్ల కనెక్షన్లు వాటి పనితీరు, మరమ్మతు జరిగితే తీసుకోవాల్సి న చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ పొందే ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలన్నారు. తొలి విడత శిక్షణ ఇప్పటికే పూర్తయిందని, ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ పాట్ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. విధి నిర్వహణలో అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేస్తారని, అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ పి ఆర్ ఏ ఈ నరేందర్ రావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి.

### బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు

ఏన్కూరు,అక్టోబర్ 08, ప్రభాత వార్త :

మండలంలో స్థానిక జడ్పీటీసీ..ఎంపీటీసీ..సర్పంచ్ ఎలక్షన్ లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో మండల ప్రజలు గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు కోరారు.మండల కేంద్రమైన ఏనుకూరులో విలేఖరులతో మాట్లాడు తూ..గ్రామపంచాయతీకి వచ్చే నిధులు 100



శాతం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తు న్నాయని అవి గ్రామంలో శానిటేషన్..వీధిలైట్లు..డంపింగ్ యాడ్..రోడ్లు..వివిధ మౌ లిక సదుపాయాలు మొత్తం కేంద్ర ప్రభుత్వం 15 ఆర్థిక సంఘం ద్వారా డైరెక్ట్ గా గ్రా మపంచాయతీకి వస్తుందని ఆయన అన్నారు. రైతులకు యూరియా సబ్సిడీ ద్వారా మొత్తం కేంద్రం ఇస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు పూర్తిగా కేం ద్రం నుంచి నిధులు వస్తున్నాయని అన్నారు.మండలంలో ప్రతి కార్యకర్త ఒక సైనికు డిగా ప్రజల సమక్షంలో ఉండి పని చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చా రు.మండలంలో కవలం పువ్వు జెండా ఎగురవేయాలని అన్నారు.విజయ దుందిభి మోగించడానికి సిద్ధం అవ్వాలని..ప్రతి గ్రామములో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సి ద్ధమవ్వాలని ఆయన సూచించారు.కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను కార్యకర్తలు ఇంటింటికి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రజలకు చేస్తున్న మోసపూరిత చర్యలను ఎండగడుతూ..ప్రజలను చైతన్యవం తం చేస్తూ కమలం వికాసానికి కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చా రు.మండల ప్రజలు ఈసారి మోడీ నాయకత్వాన్ని బలపరిచి బీజేపీకీ ఓటు వేసి బీ జేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.




## కొణిజర్లలో స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్..

### ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

కొణిజర్ల అక్టోబర్ 08 ప్రభాత వార్త:

పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్ పి సి యల్ పెట్రోల్ బంకును బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లా డుతూ.. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెట్రోల్



బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడమే కాకుండా దీనిపై వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించే పోలీస్ పెట్రోల్ బంక్ కు మంచి గుర్తింపు వస్తుందని ఆకాంక్షి ంచారు. వినియోగదారులు తప్పకుండా పోలీస్ పెట్రోల్ బంక్ ను సందర్శించి పోలీస్ సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా హెచ్పి పే యాప్ ద్వారా నగదు చెల్లింపులు జరిపితే డిస్కౌంట్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, నఫ్సాద్ .టి.ఎన్. (వరంగల్ గి.వీ బీశిదిలి చీఫ్ రీజినల్ మేనేజర్) సమ్మయ్య. (సేల్స్ ఆఫీసర్) సంకేత్ (ఇంజనీరింగ్ ఆఫీసర్)బి. రాహుల్( ఇంజనీరింగ్ ఆఫీసర్) సిఐ సాగర్,, అర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, నాగుల్ మీరా, కొణిజర్ల ఎస్సై సూరజ్ పాల్గొన్నారు.

## గింజల సురేందర్ రెడ్డికి ఏఎస్ఐ గా ప్రమోషన్ సేవలు

### ప్రశంసించిన అడిషనల్ ఎస్పీ రామోజీ రమేష్, పోలీస్ అధికారులు

### అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి,అక్టోబర్ 8 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం పొన్నెకల్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు లు గింజల నరసింహారెడ్డి సోదరుడు గిం జల సురేందర్ రెడ్డి గత 36 సంవత్సరా లుగా పోలీస్ సివిల్ విభాగంలో పనిచేస్తు న్నారు.ప్రస్తుతము ఖమ్మం రూరల్ మం డలం లో ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు.సురేందర్ రెడ్డి కి బుధవారం ఏఎస్ఐ గా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఖ మ్మం ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పి రామోజీ రమేష్ చేతుల మీదుగా గింజల సురేందర్ రెడ్డి స్టార్ అందుకున్నారు. పోలీసు వృత్తిలో ఎంతో కష్టపడి క్రమశిక్షణ తో మంచి పేరుతో డిపార్ట్మెంట్లో పని చేశార ని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవు లు పొందాలని అడిషనల్ ఎస్పీ రామోజీ రమేష్,ఎస్ఐ రహీం,తోటి సిబ్బంది ఆ కాంక్షి ంచాలి.ప్రమోషన్ పొందినందుకు అభినంది.కాగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్,రై తు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డిగోపాల్ రెడ్డి,మండల నాయకులు,గ్రామస్తులు పలువురు సురేందర్ రెడ్డి ని అభినం దించారు.



# కొత్తగూడెం రీజియన్ ఈపీ ఆపరేటర్లకు " ఏ " గ్రేడ్ పదోన్నతులు కల్పించాలి..

**- సింగరేణి పిఓకి వినతిపత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ..**

**సత్తుపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఈపి ఆపరేటర్లకు పదోన్నతులు కల్పించాలని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహల్లాద్ , ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్వరరావు లకు ఐఎన్టీయూసీ నాయకులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. కొత్తగూడెం రీజియన్ ఇల్లందు, కొత్తగూడెం, సత్తుపల్లి , మణుగూరులలో బి గ్రేడ్ లో మూడు సంవత్సరాలు పూర్తి చేసిన అర్హత కలిగిన ఈపి ఆపరేటర్లకు " ఏ " గ్రేడ్ టెస్ట్ నిర్వహించాలని వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోరారు. ప్రొడక్షన్‌లో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి వివిధ గ్రేడ్ లలో విధులు నిర్వహిస్తున్న ఈపీ ఆపరేటర్లకు టైం బాండ్ ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్స్ పోశం శ్రీనివాస్, కొమరయ్య,



బ్రాంచ్ సెక్రటరీ క్రాంతికుమార్, జాయింట్ సెక్రటరీ నాగప్రకాష్, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజర్ సీతారామరాజు, అసిస్టెంట్ ఫీట్ సెక్రెటరీలు కోటేశ్వరరావు, సురేష్ నాయకులు సందీప్, శ్రీనివాస్, రాంబాబు, దాసరి శ్రీను, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులకు మొదట విడతశిక్షణ..

**సత్తుపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించడంతో అధికారులు ఎన్నికలు నిర్వహించటానికి నియమించబడ్డ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సత్తుపల్లి మండలంలో ఒక జడ్పిటిసి, 13 ఎంపీటీసీలకు ఈనెల 23, 27 తేదీల్లో రెండు విడతలుగా జరగనున్న ఈ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అధికారులకు బుధవారం పోలింగ్ నిర్వహణకు పై శిక్షణ ఇచ్చారు. సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఎం పి ఓ టి కృష్ణ ఆధ్వర్యంలో మొదటి విడతగా 260 మంది పిఓలకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. ఈ




కార్యక్రమంలో తాసిల్దారు పున్నం సత్యనారాయణ, డి ఓ టి మధుసూదన్ రావు, గ్రామపంచాయతీ సెక్రటరీలో హాజరైన వారిలో ఉన్నారు.

# సమీకృత కార్యాలయాల ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష

**కల్లూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**

కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ అనుదీప్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లు సమీక్ష చేశారు. త్వరలో నిర్మించబోయే సమీకృత కార్యాలయాలు నిర్మాణం కొరకు మ్యాప్ ను పూర్తిస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వసతి గృహం నిర్మాణం కొరకు సమీక్ష చేశారు. డివిజన్ స్థాయి కార్యాలయాలు ఏర్పాటుకు కళాశాల విద్యార్థులకు వసతి గృహం ఏర్పాటుకు ప్రత్యేక సమావేశం తో పాటు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పులి



సాంబశివుడు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులకు శిక్షణ

**కల్లూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**

కల్లూరు లోని రైతు వేదికలో బుధవారం ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శిక్షకులు సుదర్శన్ డిజిటల్ బోర్డుపై ప్రత్యేకంగా పలు అంశాలపై సమీక్ష చేస్తూ ప్రత్యేక అవగాహన కల్పించారు ఎన్నికల సమయంలో అవలంబించాల్సి న నియమ నిబంధనలు మెలకువలు, అవగాహన కల్పిస్తూ వివరించారు. మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు జిల్లాస్థాయి మిషన్ భగీరథ ఈ ఈ పుష్పలత, ఎంపీడీవో చంద్రశేఖర్లు, పలు శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మొక్కలు నాటారు ..రక్షణ మరిచారు

**- కాగితాల్లోనే లక్ష్యాలు...**

**- కనిపించని మొక్కలు...**

**- మొండెంలు గా మారుతున్న మొక్కలు**

**కల్లూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



ప్రభుత్వం వన మహోత్స వ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్స వంలో భాగంగా భవిష్యత్తుల్ని తరతరాలకు మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు పర్యావరణం రక్షి ంచి ఆహ్లాదకరమైన వాతావరణ అందిస్తూ మంచి గాలిని అందించేందుకు అధిక మొత్తంలో నిధులు కేటాయించి ప్రభుత్వం ఆశయం గొప్పగా ఉన్న క్రింది స్థాయి అధికారులు పర్యవేక్షణ లోపం నిరక్ష ్యంతో లక్ష ్యం నీరు కారిపోతుంది. కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు పెద్ద కోరుకొండి వెన్నవల్లి చిన్న కోరుకొండి పాయపూరు ముచ్చవరం పేరువంచ బత్తులపల్లి ముగ్గు వెంకటాపురం లింగాల ఎర్రబోయినపల్లి తెలగవరం మర్లపాడుతదితర గ్రామాలలో వన మహోత్స వ మొక్కలు రక్షణ లేక మొక్కలు పశువులకు ఆహారంగా మారాయి. పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ లోపంతో మొక్కలన్ని జీవాలకు ఆహారంగా మారి మొండం గా మారుతున్నాయి మరికొన్ని ఆనవాలు లేకుండా పోతున్నాయి ఈ విధంగా నాటడం నరకడం కొట్టేయడం బ్రతకలేదు చనిపోయిన వాటిల్లో కాగితాల్లో లెక్కలు చూపిస్తూ కాగితాల్లోనే లక్ష్యాలు చూపిస్తూ ప్రభుత్వాన్ని మోసం మాయం చేస్తున్నారు. నాటిన మొక్కల్లో సగం దక్కిన ప్రభుత్వ ఆశయం నెరవేరేది 2025 ,26 సంవత్స రానికి గాను గ్రామపంచాయతీలలో 47,000 మొక్కలు నాటక 15000 మొక్కలకు రక్షణ మాత్రమే కల్పించామని ఏపీవో హేమమాలిని తెలిపారు .మిగతావి రక్షి ంచాల్సి న బాధ్యత ఎవరిది అంటూ ప్రజల ప్రశ్నిస్తున్నారు. రోడ్లు ఇరువైపులా ప్రధాన రహదారుల్లో ఇరువైపులా ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలను నాటి రక్షణ ఏర్పాటు చేయాల్సి న బాధ్యత గ్రామపంచాయతీది ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించి మొక్కలను రక్షి ంచే బాధ్యత కార్యదర్శి దే. ప్రతి సంవత్స రం ఈ విధంగా నాటడం కాగితాలలో లక్ష్యాలు చూపించడం జరుగుతుంది ఈ నలభై ఏడు వేలు మొక్కల్లో సగమైన బతుకుతాయా అని ఒకరినొకరు చర్చించుకుంటున్నారు. ప్రతి సంవత్స రం సుమారుగా రెండులక్షల మొక్కలు నాటడం లెక్కల్లో చూపించడం తప్ప లక్ష్యాలు మాత్రం ఆకాశం లో కనిపిస్తున్నాయి. మరికొన్ని రెండు మూడు నెలల్లోనే గుంతలు పడి ఎండిపోతున్నాయి. నాటిన మొక్కలు సగానికి సగమైన బతకకుండా నిండిపోతున్నాయంటే పర్యవేక్షి ంచే అధికారుల లోపమే అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి సంవత్స రం రెండు లక్షల పైగా నర్స రీలో పెంచిన మొక్కలు నాటిన కాగితాల్లో లక్ష్యాలు చూపించిన ఆశయానికి లక్ష్యాలకి పర్యవేక్షణ లోపంతో తూట్లు పడుతున్నాయి .దీంతో నిధులు కూడా వృధా అవుతున్నాయి .గత సంవత్స రాలుగా నాటిన మొక్కలు సగం బతికినట్లయితే ప్రభుత్వం లక్ష ్యం నెరవేరేదని ప్రజలు

# సత్తుపల్లి వార్త

# సత్తుపల్లి సి.హెచ్.పి దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు...

**- మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ నాయకులు...**

**సత్తుపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని జే.వి.ఆర్ సి.హెచ్.పి లో డీ.జి.ఎం సోమశేఖర్ ఆధ్వర్యంలో దుర్గ దేవీ ఆలయంలో బుధవారంప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ఐఎన్టీయూసీ బృందం ప్రత్యేక పూజలలో పాల్గొని జే.వి.ఆర్ సి.హెచ్.పి శ్రీ దుర్గా దేవి అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవీ నవరాత్రి ఉత్స వాలలో రజాక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మవారి ఆశీస్సు లు ఎల్లప్పుడూ సింగరేణి ఉద్యోగులు కుటుంబ సభ్యులపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఐఎన్టీయూసీ నాయకులు గౌస్, పోశం శ్రీనివాస్, క్రాంతి కుమార్ కొమురయ్య, నాగ ప్రకాష్ , సీతారామరాజు, నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ సి.హెచ్.పి ), రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ), బాలాజీ ( ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి ), అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్ నాయకులు మురళి, రావుల చంద్రశేఖర్, శెట్టిపల్లి నవీన్, దొడ్డపల్లి రమేష్, ఈర్ల నగేష్, బండి రామకృష్ణ, మురళి, రెడ్డి, బషీర్, చారి, మోహన్లాల్ కోరి, అజయ్, సందీప్, గుండె రమేష్, లక్ష ్మణరావు, సుభాని ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాఘవరావు

**- సన్మానించిన ఆ పార్టీ నాయకులు...**

**సత్తుపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా నాయుడు రాఘవరావు ఆ పార్టీ అధిష్టానంనియమించింది. మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన నాయుడు రాఘవరావు సామాన్య రైతు కుటుంబం లో జన్మించి అంచలంచెలగా ఎదుగుతూ పార్టీలో మంచి నిబద్ధత నిజాయితీగల నాయకుడుగా పేరు తెచ్చుకున్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన నాయుడు రాఘవరావుని పట్టణ బిజెపి అధ్యక్షులు బానోతు విజయ్ ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. చిన్నతనం నుండి స్వయంసేవక్ (ఆర్ఎస్ఎస్) గా పనిచేసి, జిల్లా కార్యదర్శిగా ఐదేళ్లపాటు పనిచేసి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల సమస్యలపై అవగాహనతో పోరాటం చేసిన నాయుడు రాఘవరావుకి అధిష్టానం గుర్తించి జిల్లా స్థాయిలో పదవి ఇవ్వడం పట్ల ఆ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆంధ్ర యూనివర్సి టీలో ఇంగ్లీష్ ఎంఏపట్టభద్రులుగా ఉస్మానియా యూనివర్సి టీలో ఎంబీఏ పూర్తి చేసి ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా హైదరాబాద్ సత్తుపల్లి డిగ్రీ ఇంటర్ కళాశాలలో కొన్ని వేల మంది విద్యార్థులను ఉన్నత విలువలతో విద్య నేర్పించి గొప్ప విలువలు కలిపిన ఉపాధ్యాయుడిగా పేరు సంపాదించారాణి వారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి, మంద శివ యాదవ్, కార్యదర్శి కార్తిక్ యాదవ్, బట్టి సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# వరి పంటకు తెగుళ్ళ బెడద

### ఆందోళన చెందుతున్న అన్నదాతలు

### వాతావరణ మార్పులే కారణమంటున్న వ్యవసాయ అధికారులు

*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

వానాకాలం సీజన్ లో సాగు చేసిన వరి పంటకు తెగుళ్ళు వెంటాడుతున్నాయి ఈ తెగుళ్ళ ప్రభావంతో చేతికి వచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చిరు పొట్ట దశకు వచ్చిన వరి పంట పై ఎండాకు తెగుళ్ళు బ్యాక్టీరియా దాడి చేస్తుంది. మోతాదుకు మించి యూరియా వాడకం, తీవ్రమైన ఎండలు, అధిక వానలతో ఎండాకు తెగులు సోకే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు చెప్తున్నారు. దీనిని నివారించే మందులు లేకపోగా ఒక మొక్క నుంచి మరో మొక్కకు




వ్యాపించకుండా యాంటీ బయోటిక్స్ రసాయనిక మందులు పిచికారీ చేయడమే మార్గమని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వానాకాలం సీజన్ కు సంబంధించి నేలకొండపల్లి మండల వ్యాప్తంగా 28,218 ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. ఇందులో అత్యధికం సన్న రకాలే ఉన్నాయి. సన్నాల పై తెగుళ్ళ బెడద ఎక్కువగా ఉంది. ప్రస్తుతం పొలాలన్నీ చిరు పొట్ట దశకు చేరుకున్నాయి. విత్తనాలు బయటకు వచ్చే సమయంలో ఎండాకు తెగుళ్ళు సోకడం తో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వరి మొక్క పై భాగంలో తెల్లటి మచ్చలు ఏర్పడి ఆకులు పూర్తిగా ఎండిపోతున్నాయి. ఇది ఒక్కటి, రెండు మొక్కలతో మొదలై పొలమంతా వ్యాపిస్తుంది. తద్వారా దిగుబడి పై ప్రభావం పడుతుంది. అయితే, ఇటీవలే కురిసిన భారీ వర్షాలు, ఆవెంటనే తీవ్రమైన ఎండలతో వాతావరణం నిలకడగా లేదు. దీనికి తోడు రైతులు పరిమితికి మించి యూరియా చల్లారు. వాస్తవానికి ఎకరానికి మూడు దోసులు కలిపి రెండు నుంచి మూడు బస్తాలు సరిపోతుంది. కానీ రైతులు పొలం త్వరగా ఎదగాలనే ఉద్దేశంతో ఎకరానికి నాలుగైదు, అంతకు మించి బస్తాల యూరియా వేశారు. దీంతో తెగుళ్ళు, చీడపీడలు సోకుతున్నాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. పంటకు సోకిన తెగుళ్ళ బ్యాక్టీరియా పూర్తిగా వ్యాపించకుండా రైతులు యాంటీ బయోటిక్స్ మందులను స్ప్రే చేస్తున్నారు.వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి మండల వ్యవసాయ అధికారి యం.రాధ వెల్లడివరి పంటకు ఎండాకు తెగుళ్ళ వ్యాప్తిని అరికట్టే యాంటీ బయా టిక్స్ రసాయనాలు అందుబాటులో ఉన్నాయని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి యం. రాధ తెలిపారు. అగ్రి మైసన్ లేదా ప్లాంటమైసిన్ కాపర్ ఆక్సీ క్లోరైడ్ పిచికారీ చేయాలని ఆమె చెప్పారు. పంటల తెగుళ్ళ నివారణ విషయంలో రైతులు సొంత నిర్ణయాలు తీసు కోవద్దని చెప్పారు. స్థానిక వ్యవసాయాధికారులను రైతులు సంప్రదించి చర్చలు తీసుకోవాలని ఆమె అన్నారు. పూత దశలో ఉన్నప్పుడు కాపర్ సంబంధిత శిలీంద్ర నాశినులు వాడొద్దని ఆమె తెలిపారు.



# పాలేరు వార్త




## తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలి

### ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎటువంటి తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు ఎన్నికల ప్రిసిడింగ్,



అసిస్టెంట్ ప్రిసిడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరంలో ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారమే విధులు చేపట్టాలని అన్నారు. వివాదాలకు తావులేకుండా విధుల పట్ల అప్రమతంగా ఉండాలని ఆయన చెప్పారు. స్థానిక ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ శిక్షణ శిబిరంలో రిసోర్స్ పర్సన్ పెద్ది జగన్నాథం పీవో, ఏపీవో బాధ్యతలు, విధులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పీవో, ఏపీవోలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉన్నం బ్రహ్మయ్య

*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

ముజ్జుగూడెం గ్రామం మాజీ ఉపసర్పంచ్ నూకల మాణిక్యం బుధవారం మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలుసుకున్న నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మృతురాలు నూకల మాణిక్యం భౌతిక కాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు



అర్పించారు. మాతృ వియోగానికి గురైన మృతురాలు మాణిక్యమ్మ కుమారుడు నూకల చెన్నయ్యను ఇతర కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, ముజ్జుగూడెం గ్రామ బిఆర్ఎస్ నాయకులు తన్నీరు రవి, ఉన్నం నాగయ్య, దండా నరసింహారావు, రామయ్య, చిన్ని, గోవిందు, నగేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నామినేషన్ల స్వీకరణ కు సర్వం సిద్ధం

### 18 ఎంపీటీసీలు, 7 క్లస్టర్లుగా ఏర్పాటు

*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

మండల ప్రాదేశిక నియోజకవర్గం, మరియు జడ్పీటీసీ ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ




ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల కార్యక్రమంకు సిద్ధం చేసినట్లు చెప్పారు. 18 ఎంపీటీసీ లకు గాను, 6 క్లస్టర్లు...జడ్పీటీసీ మరో ప్రత్యేక క్లస్టర్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేలకొండపల్లి క్లస్టర్ 1 లో నేలకొండపల్లిఎంపీటీసీ 1,2,3 స్థానాలకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. గువ్వలగూడెం, నాచేపల్లి, ముజ్జుగూడెం ఎంపీటీసీ స్థానాలకు ఎంపీడీవో క్లస్టర్స్ లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పైనంపల్లి, భైరవునిపల్లి, మంగాపురంతండా ఎంపీటీసీ లకు ఎంపీడీవో క్లస్టర్స్, చెరువుమాధారం, రాయగూడెం, అప్పలనరసింహాపురం ఎంపీటీసీ స్థానాలకు స్త్రీ శక్తి భవన్ క్లస్టర్1 లో, మోటాపురం, రాజేశ్వరపురం, కోరట్లగూడెం ఎంపీటీసీ స్థానాలకు స్త్రీ శక్తి భవన్ క్లస్టర్2 లో నామినేషన్ లను అందజేయాలని ఆయన చెప్పారు. అదే విధంగా జడ్పీటీసీ స్థానంకు ఎంపీడీవో కార్యాలయం 7 వ క్లస్టర్స్ లో నామినేషన్ లు స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రతీ క్లస్టర్ కు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్అధికారి, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియకు అందరు సహకరించాలని ఆయన కోరారు.



## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం..

*కూసుమంచి, అక్టోబర్8 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలో మంగళితండ గ్రామ పంచాయతీ శివారు గ్రామం సీత్లీతండాకు చెందిన గుగులోతు మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మల్లయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కాగా మంగళితండాకు చెందిన ముగ్గురు అన్నదమ్ములు బదావత్ వీరు, భద్రు, నాగులు కలిసి రూ.10వేలు ఆర్థిక సాయంను బుధవారం మల్లయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు గుగులోతు రామారావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల నివారణలో సంస్మాతక గ్రామాలపై పోలీసుల పట్టు విడుపు ఎంత...?

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 08 (ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్రంలో ఎట్టకేలకు సుమారు రెండు సంవత్సరాల అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు తెలంగాణ ఎన్నికల కమిషన్ ప్రభుత్వం విడుదల చేయటంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది. ఈ తరుణంలోనే తిరుమలాయపాలెం మండలంలోని 40 గ్రామపంచాయతీలో పరిధిలో ఎక్కువ శాతం బిసి ఓటర్లు ఉండగా, వారిపై అగ్రకులాల వారు పెత్తనం చెలాయిస్తున్నారు. జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచుల ఎన్నికలు వస్తున్నాయంటే సామాన్య ప్రజలు ఆందోళన గురవుతారు.ఈ సమయంలో మండలంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ఎన్నికలు జరిగిన ప్రక్రియను గమనిస్తే ఎన్నో సంస్మాతక గ్రామాలు ఉన్నాయి. పిండిప్రోలు, సుబ్లేడు, కొక్కిరేణి, జల్లేపల్లి,కాకరవాయి, శుద్ధవాగు తండ, జూపెడ, తిరుమలాయపాలెం, తెట్టెలపాడు, తాళ్లచెరువు, ఎర్రగడ్డ గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో వివిధ పార్టీల పోటీదారుల మధ్య ఘర్షణలు జరిగేవి. ఇప్పటికి అదే ఆనవాయితీ వస్తుంది. కానీ పోలీసులు ఇప్పటికే గ్రామాలను గుర్తించి అక్కడ స్థానిక రాజకీయ నాయకులను కౌన్సిలింగ్, బైండోవర్ వంటివి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గురువారం ఎన్నికల కమిషన్ నామినేషన్లను స్వీకరించాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వటంతో, మరి ఈ గ్రామాలపై పోలీసులు ఎప్పుడు పట్టు సాధిస్తారో అని స్థానిక ప్రజలతో పాటు పలు రాజకీయ నాయకులు ఎదురుచూస్తున్నారు.



# పారదర్శకంగా ఎన్నికల విధులను నిర్వహించాలి





## జిల్లా సహకార, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్

**ఖమ్మం, అక్టోబర్ 08, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా సహకార అధికారి గంగాధర్ అన్నారు. జిల్లా సహకార, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్ బుధవారం డి.పి.ఆర్.సి. భవనంలో జోనల్ అధికారులు, అకౌంటింగ్ బృందాలు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టీ., వీ.ఎస్.టి , వీ.వీ.ఎస్. బృందాలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సహకార , ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్ మాట్లాడుతూ.. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన మేర ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు బంగారం, ఇతర ముఖ్యమైన ఆభరణాలు, ఉచితాల పంపిణీని అరికట్టేందుకు ఈ బృందాలు కట్టుదిట్టంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు.ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీని గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల వ్యయ వివరాల నమోదు ఒక అంశమైతే, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ ముగిసే వరకు మరో ఎత్తుగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు.శిక్షణ లో జిల్లా ఆడిట్ అధికారి భూక్యా హుస్సేన్ నాయక్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్ ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, నిఘా బృందాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవాబ్ అగడాలకు అంతే లేదు

**ఇసుక రీచుల్లో వాటాలు పర్సెంటేజ్ ఇవ్వాలట**

**ఇవ్వకపోతే నీ అంతుచూస్తా అని బెదిరిస్తున్నాడు**

**కొందరి వల్ల నాకు ప్రాణహాని ఉంది**


**పోలీసులు రక్షణ కల్పించాలి**

**స్టేషన్ లో ఫిర్యాదు**

**విలేఖర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు కాపుల నాగరాజు ఆరోపణ**

**చర్ల, అక్టోబర్ 8,( ప్రభాతవార్త )**

ఎంఎల్ ఏ పిఏ నంటు ఇసుక రీచ్ లో తాను చెప్పిన వారికీ వాటాలు ఇవ్వాలని నాకు ప్రతి రీచ్ పర్సెంటేజ్ ఇవ్వాలని భద్రాచలం కు చెందిన ఎండి.నవాబ్ నన్ను బెరిస్తున్నాడని చర్లకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కాపుల నాగరాజు అరోపించారు.2020 నుండి ఇప్పటి వరకు చర్ల ఆరు దుమ్ముగూడెం మండలంలో రెండు ఇసుక ర్యాంపుల కోసం ఎంతో కృషిచేసానని సొసైటీల ఏర్పాటు నుండి ప్రభుత్వం నుండి ఇసుక రీచ్ ల మంజూరు కొరుకు తాను సొంతగా డబ్బులు చెల్లించి గిరిజన సొసైటీల పేరిట అనుమతులు సాదించానని నేడు కుదునూరు దానవా యుపేట తేగడ ఇసుక రీచ్ లకు ప్రభుత్వం నుండి అనుమతుకు వచ్చాయని అన్నారు.తాను గిరిజనుడి కావడంతో ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనుల లబ్ధికోసం అహర్నిసలు కష్టపడి అను మతులు సాదిస్తే నేడు తాను ఎంఎల్ ఏ పిఏ నంటు షాడో అవతారం ఎత్తి ఇసుక ర్యాంపులో వాటాలు ఇవ్వాలని బెదిరిస్తున్నాడని అన్నారు.ఈ వ్యవహారంపై గతంలో పలుమార్లు ఎంఎల్ ఏ వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లాబని ఆ సమయంలో ఆయన మందలించాడని అన్నారు.ఎంఎల్ ఏ చెప్పినంత వరకే ఆయన మాట విన్నట్లు నటించి తర్వాత తన పని తను చేస్తున్నాడని అన్నారు.భుధవారం తేగడలో సహచరుడి దగ్గరకు వచ్చి ఇసుక వాటాలు కావాలని అడగ్గా నీకెం దుకు ఇవ్వాలి అని అంటే నాపై దురు సుగా ప్రవర్తించాడని దీంతో ఇరువురి మధ్య తోపులాట జరిగిందన్నారు. తాను స్టేషన్ లో ఫిర్యాదు చేసిన క్రమంలో అక్కడ కూడా తనపై దురుసుగా ప్రవర్తించాడని నీ అంతుచూస్తా బయటకు రా అని బెదించాడని తెలిపాడు. ఆర్.కొత్తగూడెం గ్రామానికి చెందిన తుర్రంరాజు తుర్రం రవి పాండవుల నాగరాజ్ అభిరామ్ మరికొంత మంది వ్యక్తులను వేసుకొని గుంపెనగూడెంలో గల మా ఇంటి ముందు వాహనాల్లో రెక్కీ నిర్వహించారని వీరి వెనుక ఎంఎల్ ఏ పిఏ నవాన్ పరుచూరి రవి పరుచూరి రవీంద్ర బాబు దేవభక్తుని రామకృష్ణ గూడపాటి శ్రీనివాసరావు ప్రోత్సాహం ఉజదని అనుమానం వ్యక్తం చేసాడు. పైన పేర్కొన్న వారి వలన నాకు ప్రాణహని ఉందని పొలీసులకు ఫిర్యాదు చేసాడు నాకు ఎటువంటి ప్రాణహని జరగకుండా రక్షణ కల్పించాలని కోరారు.



## ఈఎస్ఐ సౌకర్యంపై అవగాహన సదస్సు

**ఏరియా జీఎం శాలేం రాజు**

**రుద్రంపూర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరి యా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని 10 మంది అంతకన్నా ఎక్కువ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను కలిగి 21వేల నెలసరి జీతం కన్నా తక్కువ జీతభత్యం కలిగి ఉన్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కాంట్రాక్టర్లను, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వారికి సంబంధిత సింగరేణి అధికారులు, సిబ్బందితో ఈఎస్ఐ సౌకర్యముపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. బుధ, గురువారం రెండు రోజులు కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్, కాన్ఫరెన్స్ హల్ లో నుండి ఈఎస్ఐసి అధికార బృందం హైదరాబాద్ వారిచే ఈ అవగాహన సదస్సుతో పాటు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నుండి పాల్గొన్న డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు గారు సింగరేణి సంస్థల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తొలి అడుగుగా ఈఎస్ఐ (ఉద్యోగుల రాష్ట్ర భద్రతా బీమా) సౌకర్యాన్ని అందించేందుకు సింగరేణి యాజమాన్యం వారు

ఈ అవగాహన తన ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ సౌకర్యం కేవలం కార్మికులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకూ వర్తించనుందని చెప్పారు.



## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు**

**నామినేషన్ల స్వీకరణకు కావలసిన అన్ని ఏర్పాట్లు**

**నేటి నుంచి నామినేషన్స్ స్వీకరణ..**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల విధులను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణ వంటి అంశాలపై ఆయన అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తన బాధ్యతను కట్టుదిట్టంగా, సమన్వయంతో నిర్వర్తించాలని సూచించారు. ఎటువంటి నిరక్ష ్యల్ల చోటు చేసుకోకుండా ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎంసీసీ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, వాటి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్ కేంద్రాలను గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. మండల కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు వంటి ప్రక్రియలపై సంబంధిత సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి అభ్యర్థులు తమ నామినేషన్ ఫారాలను ముందుగానే తనిఖీ చేసుకునే సౌకర్యం కల్పించాలని సూచించారు. రిటర్నింగ్ ఆఫీసర్లు స్వీకరించిన నామినేషన్లను అదే రోజు వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, ప్రతి రోజు సాయంత్రం నాటికి రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్లు (మండల మాక్ నోడల్ అధికారులు) ఎస్ ఎస్ టీ, ఎఫ్ ఎస్ టీ బృందాల నివేదికలను సేకరించి జిల్లా నోడల్ అధికారులకు పంపాలని సూచించారు. జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ సంబంధిత ఆర్డీవో / సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు. తుది అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత బ్యాలెట్ పేపర్ తయారీ మరియు ముద్రణను తెలుగు వర్ణమాల క్రమంలో ఖచ్చితత్వంతో నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి భద్రంగా ఉంచాలని ఎంపీడీఓలను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి సంబంధించి ఎస్ హెచ్ ఓ / సి ఐ ల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 13న అప్పీల్ స్వీకరణ, అక్టోబర్ 14న అప్పీల్ విచారణ జరగనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉండగా, అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, చట్టబద్ధంగా, సమన్వయంతో నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నోడల్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి ్ర, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.